# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.


సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 బుధవారం30 అక్టోబర్2024

Digital Edition


## బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే రూ.5 లక్షల జరిమానా



ప్రజా గొంతుక డెస్క్ ఇటీవల కాలంలో మద్యం, ఇసుక వ్యవహారాల్లో పెద్ద ఎత్తున విమర్శలు తలెత్తుతున్నాయి. మరో వైపు ఇసుకపై వస్తున్న ఆరోపణలను కూడా దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర సచివాలయంలో సోమవారం అధికారులతో అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ క్రమంలో ప్రజల జేబులను గుల్ల చేసే వారిని ఉపేక్షించొద్దని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు.తొలుత ఎక్సైజ్ అధికారులు కొత్త మద్యం పాలసీ అమలును సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా సీఎం జోక్యం చేసుకుంటూ బెల్టు షాపుల ఏర్పాటుపై ఆరా తీశారు. మద్యం వ్యాపారులు బెల్టు షాపులకు మద్యం సరఫరా చేస్తే తొలిసారి రూ.5 లక్షల జరిమానా విధించాలన్నారు.రెండోసారి కూడా ఇందుకు పాల్పడితే లైసెన్స్ రద్దుకు ఆదేశాలు ఇచ్చారు. మద్యం షాపుల్లో సీసీ కెమెరాలు, ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని, వీటి పర్యవేక్షణకు రాష్ట్రస్థాయిలో మానిటరింగ్ వ్యవస్థను నెలకొలపాలన్నారు. రాష్ట్రంలో బెల్టు షాపులకు అనుమతి లేదని సీఎం స్పష్టం చేశారు.ఇతర ప్రాంతాల నుంచి సుంకం చెల్లించకుండా వచ్చే మద్యం, అక్రమ మద్యం విషయాల్లో అధికారులు కఠిన వైఖరి అవలంభించాలని పేర్కొన్నారు. మద్యం షాపుల వద్ద రేట్ల పట్టిక ఉండాల్సిందేనని స్పష్టం చేశారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా తరుచూ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ అక్రమ నిల్వల దాడులు చేయాలన్నారు.

## మూసీ ప్రాజెక్టుపై వెనక్కి తగ్గేది లేదు



ప్రజా గొంతుక డెస్క్ మూసీ ప్రాజెక్టుపై వెనక్కి తగ్గేది లేదని.. నవంబర్ ఒకటో తేదీన పనులు ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. పునర్జీవ ప్రాజెక్టులో భాగంగా తొలిదశలో బాపూఘాట్ అభివృద్ధి చేస్తామన్నారు.మూసీ ప్రాజెక్టుపై వెనక్కి తగ్గేది లేదని.. నవంబర్ ఒకటో తేదీన పనులు ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. పునర్జీవ ప్రాజెక్టులో భాగంగా తొలిదశలో బాపూఘాట్ అభివృద్ధి చేస్తామన్నారు. మొదటి దశలో గండిపేట నుంచి బాపూఘాట్ వరకు పనులు చేపడుతామన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద గాంధీ విగ్రహాన్ని బాపూఘాట్లో నెలకొల్పుతామన్నారు. కేబుల్ బ్రిడ్జి, బరాజ్ ఏర్పాటు చేస్తామన్నారు. మల్లన్న సాగర్ నుంచి రూ. 7వేలకోట్లతో నీటిని ఉస్మాన్ సాగర్కు మళ్లిస్తామన్నారు. అక్కడి నుంచి హిమాయత్ సాగర్కు పంపుతామన్నారు. ట్రంక్లైన్ కోసం వచ్చే నెలలో టెండర్లు పిలుస్తారన్నారు. బాపూఘాట్ వద్ద ఎస్టీపీలతో నీటిని శుద్ధి చేసి మూసీలోకి వదులుతామన్నారు.మరో 15 రోజుల్లో ఎస్టీపీలకు టెండర్లు పిలుస్తామన్నారు. మూసీని మరొక సిటీగా అభివృద్ధి చేస్తానన్నారు. కన్సల్టెన్సీకి రూ.141కోట్లతో డీపీఆర్ తయారీకి ఒప్పందం కుదుర్చుకుంటామన్నారు. మూడునెలల్లో నివేదిక వస్తుందన్నారు. మూసీని ఎకో ఫ్రెండ్లీ, వెజిటేరియన్ కాన్సెప్ట్ అభివృద్ధి చేస్తామన్నారు. మూసీ వెంట రిక్రియేషన్ సెంటర్లు, అంతర్జాతీయ వర్సిటీ, గాంధీ ఐడియాలజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నారు. మూసీ వెంట రాత్రి 7 నుంచి ఉదయం 7 వరకు మార్కెట్ ఉండేలా ప్లాన్ చేస్తున్నామన్నారు. ముందు నేను కాన్సెప్ట్ డెవలప్ చేస్తున్నానని.. తర్వాత ప్రజలను ఒప్పిస్తానన్నారు. వాడపల్లి నుంచి వికారాబాద్ వరకు పాదయాత్ర చేస్తానన్నారు. మూసి నిర్వాసితులను ఆదుకుంటామన్నారు. మూసీపై కేటీఆర్, హరీశ్రావు, ఈటెల రాజేందర్కు ఏమేం కావాలో నాకు గానీ, డిప్యూటీ సీఎంకుగాని, సీఎస్కు గానీ చెప్పాలన్నారు.

## బీసీలందరూ కుల గణనలో పాల్గొనేలా చూడాలి




ప్రజా గొంతుక డెస్క్ బీసీలందరూ కుల గణనలో పాల్గొనేలా చూడాలని, అప్పుడే సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, విద్య రంగాల్లో బీసీల వాటా పెరుగుతుందని బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్ తెలిపారు.రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లదామాషా ఖరారుకు సంబంధించిన అంశంపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మంగళవారం బహిరంగ విచారణ చేపట్టింది. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో కార్యక్రమం జరిగింది. ఈ విచారణలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ బీసీల అభ్యున్నతి, సంక్షేమంపై సమగ్ర నివేదికను బీసీ కమిషన్ కు అందించింది. రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయించాలని విన్నవించింది.నిజామాబాద్ జిలాల్లో బీసీ భవన్ నిర్మించాలని, బీసీ స్టడీ సర్కిల్కు రెండెకరాల స్థలం కేటాయించి సొంత భవనం నిర్మాణం చేయాలని, కాలేజీ హాస్టల్ల సీట్లను రెట్టింపు చేయాలని, మహాత్మ జ్యోతిబా పూలే, ఛత్రపతి శివాజీ జయంతులకు సెలవు దినం ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. సమగ్ర కుల గణన అనంతరం కులాల జనాభా లెక్కలు బహిరంగ పర్చాలని కోరింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ నివేదికను, సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అందించిన సలహాలు, సూచనలను బీసీ కమిషన్ పరిగణనలోకి తీసుకుంది.సంఘం నివేదికపై ప్రశంశలు కురిపించింది. ప్రస్తుత సమయంలో అతి పెద్ద బీసీ సంఘంగా గుర్తించబడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘంపై గురుతర బాధ్యత ఉందని గుర్తు చేసింది. బీసీ లెక్కలు తేలేలా సంఘం తరపున గ్రామ గ్రామాన చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ జీ.నిరంజన్ సూచించారు. బీసీలందరూ కుల గణనలో పాల్గొనేలా చూడాలని, అప్పుడే సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, విద్య రంగాల్లో బీసీల వాటా పెరుగుతుందని చెప్పారు. కమిషన్కు వచ్చిన బీసీల లెక్కల ప్రకారమే తాము చర్యలు తీసుకోగలమనే విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు.

## రైతులంటే చిన్న చూపు



ప్రజా గొంతుక డెస్క్పంటల బీమా ప్రీమియం రైతులే చెల్లించాలంటూకూటమి ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలపై వైఎస్సార్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు రైతులపైనే పంటల బీమా ప్రీమియం భారమా చంద్రబాబు అంటూ ఎక్స్ వేదికగా ప్రశ్నలు సంధించారు.వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో రైతులపై పాసా భారం పడకుండా ఐదేళ్లపాటు ఉచిత పంటల బీమీ పథకాన్ని విజయవంతంగా అమలు చేసిన విషయాన్ని వైఎస్ జగన్ గుర్తుచేశారు. నోటిఫై చేసిన ప్రతీ పంటకు సాగైన ప్రతీ ఎకరాకు యూనివర్శల కవరేజ్ కల్పిస్తూ రైతులకు పూర్తి స్థాయిలో అమలు చేసిన విషయాన్ని ఈ సందర్భంగా వైఎస్ జగన్ స్పష్టం చేశారు.టీడీపీ ప్రభుత్వానికి రైతులంటే చిన్నచూపే అనే విషయం మరోసారి రుజువైంది. వ్యవసాయమంటే దండగ అని గతంలో చంద్రబాబు పలుమార్లు వ్యాఖ్యానించిన సందర్భాలను చూశాం. ఇప్పుడు ఉచిత పంటల బీమాకు మంగళం పాడేశారు. దీంతో రైతులు, రైతు సంఘాల నేతలు సర్కార్పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## టీడీపీ గూటికి బాబుమోహన్



ప్రజా గొంతుక డెస్క్ సినీ నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ తెలుగు దేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. మంగళవారం మెదక్ జిల్లా ఆందోల్లో టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు స్వయంగా బాబు మోహన్ ప్రకటించారు.తెలుగు రాష్ట్రాల్లో టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు పాల్గొని సభ్యత్వాన్ని నమోదు చేసుకుంటున్నారు. అలాగే నటుడు, మాజీ మంత్రి బాబు మోహన్ తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. మంగళవారం ఆందోల్ నియోజకవర్గంలో టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు టీడీపీ సభ్యత్వం తీసుకున్నట్లుగా బాబు మోహన్ ఫోటోను విడుదల చేశారు.

## బండి సంజయ్ వర్సెస్ కేటీఆర్..



ప్రజా గొంతుక డెస్క్ బండి సంజయ్ చేసిన కామెంట్లపై కేటీఆర్ న్యాయ నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే.. కేటీఆర్ క్షమాపణలు డిమాండ్ చేస్తుండగా, బండి సంజయ్ క్షమాపణలు చెప్పేది లేదని, తన వ్యాఖ్యల్లో తప్పులేదని స్పష్టం చేశారు. ఇద్దరి మధ్య న్యాయ పోరాటం మొదలైంది.. ఈ క్రమంలోనే కేంద్రమంత్రి బండి సం సంచలన వ్యాఖ్యలు చేశారు.తెలంగాణ రాజకీయాల్లో ఇంట్రెస్టింగ్ గేమ్ నడుస్తోంది. ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం కామనే కాని.. ఒకరిపై ఒకరు లీగల్ నోటీసులు ఇవ్వడం.. కొత్త టర్న్. ప్రస్తుతం దావాల ట్రెండ్ నడుస్తుండడంతో.. కేంద్రమంత్రి కూడా అదే బాటపట్టారు. బండి సంజయ్ వర్సెస్ కేటీఆర్. పొలిటికల్ వార్ కాస్తా.. కోర్టుల వరకు వెళ్లి లీగల్ బ్యాటిల్గా మారిపోయింది. ఇటీవల కేటీఆర్పై కేంద్రమంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ డ్రగ్స్ తీసుకుంటారని.. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నపుడు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డారని ఈనెల 19న మీడియాతో మాట్లాడుతూ బండి సంజయ్ ఆరోపించారు. దీంతో ఆయనకు లీగల్ నోటీసులు పంపారు బండి సంజయ్. తనపై చేసిన కామెంట్లకు ఆధారమైనా చూపించాలి.. లేకుంటే బేషరతుగా క్షమాపణలు చెప్పాలన్నారు కేటీఆర్. ఆయన చేసిన కామెంట్లు తన వ్యక్తిత్వాన్ని అవమానపర్చేలా ఉన్నాయని.. క్షమాపణలు చెప్పకపోతే పరువునష్టం దావా వేస్తానన్నారు కేటీఆర్.వారం రోజుల్లో తనపై చేసిన కామెంట్లకు క్షమాపణలు చెప్పాలన్న కేటీఆర్కు కౌంటర్ ఇచ్చారు బండి సంజయ్. క్షమాపణలు చెప్పేదే లేదన్నారు బండి సంజయ్. ఆయనకు లీగల్ గానే కౌంటర్ నోటీసు ఇచ్చారు. తాను చేసిన వ్యాఖ్యల్లో తప్పులేదని.. పొలిటికల్ విమర్శలపై నోటీసులు ఇవ్వడాన్ని తప్పుబట్టారు కేంద్రమంత్రి. లీగల్ నోటీసులకు భయపడేదిలేదని.. తక్షణం ఆరోపణలు వెనక్కి తీసుకోవాలన్నారు. కేటీఆర్ తనకు బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు బండి సంజయ్. ఇద్దరి మధ్య లీగల్ బ్యాటింగ్ నడుస్తుండగానే.. బండి సంజయ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. తాను కిందిస్థాయి నుంచి వచ్చానని.. కేసీఆర్ లేకపోతే కేటీఆర్ను ఎవరూ పట్టించుకోరన్నారు.

## దేవుళ్ళ పై ఒట్టు వేసి హామీలు మరిచారు



ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో ప్రజాపాలన కాదు..పోలీసు పాలన సాగుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు విమర్శించారు. సీఎం రేవంత్కు పాలన మీద పట్టు లేదన్నారు. ఫీజు రీ యింబర్స్మెంట్ రాక విద్యార్థులకు తిప్పలు తప్పడం లేదన్నారు. బీఆర్ఎస్ పోరాటంతోనే కరెంట్ బిల్లులు పెరగలేదని హరీష్ రావు చెప్పారు.అక్రమ కేసులు పెడుతూ కొందరు పోలీసులుఅతిగా వ్యవహరిస్తున్నారని.. వారి పేర్లు డైరీల్లో రాసిపెడుతున్నామని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు హెచ్చరించారు. తెలంగాణలో కొత్తపథకాలు అటుంచి పాత పథకాలను కూడా సీఎం రేవంతరెడ్డి ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఇచ్చిన హామీలు నెరవేర్చే సోయి రేవంత్ ప్రభుత్వానికి లేదని హరీశ్రరావువిమర్శించారు.తెలంగాణలో సగం మంది రైతులకు రుణమాఫీ జరగలేదని అన్నారు. అనేక కొర్రీలు పెట్టి రేవంత్ ప్రభుత్వం రుణమాఫీకి ఎగనామం పెడుతోందని మండిపడ్డారు. ఇవాళ(మంగళవారం) వనపర్తిలో హరీశ్రావు పర్యటించారు. ఈ సందర్భంగా హరీశ్రావు మీడియాతో మాట్లాడుతూ... దేవుళ్లపై ఒట్లు వేసి హామీలు మరిచారని మండిపడ్డారు. దేవుళ్ల మీద ఒట్టు పెట్టిన పాలకుడు.. ఇచ్చిన మాట తప్పితే తెలంగాణకే అరిష్టమని అన్నారు. ఎనముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగ వేతల రేవంత్ రెడ్డి అని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు నెరవేర్చేవరకు వదిలిపెట్టమని హెచ్చరించారు. ఢిల్లీకి మూటలు పంపేందుకు..లక్షా 50 వేల కోట్ల రూపాయలతో మూసీ సుందరీకరణకు డబ్బులిచ్చే సీఎం రేవంత్రెడ్డికు రైతులకు రైతుభరోసా ఇచ్చేందుకు నిధులు లేవా అని హరీశ్రావు నిలదీశారు.

## చంద్రబాబుని కలిసిన కపిల్ దేవ్



ప్రజా గొంతుక డెస్క్ టీమిండియా క్రికెట్ మాజీ సారథి కపిల్ దేవ్ ఆంధ్రప్రదేశ్ లో పర్యటించారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడుతో పాటు ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో సమావేశం అయ్యారు. కాగా, ఏపీలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుతో పాటు రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి విస్తృత కార్యక్రమాల గురించి చర్చలు జరిగినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడలపై కూడా సీఎం చంద్రబాబు కు చాలా ఉత్సుకత ఉందన్నారు. గోల్ఫ్ గురించి ప్రత్యేకంగా చర్చ జరిగిందన్నారు. క్రికెట్ బోర్డు బాగా పని చేస్తోంది.. చంద్రబాబు నుంచీ ప్రామిస్ అనేకంటే ఆయన బ్లెస్సింగ్ ఉంటుంది.. ఇండియన్ గోల్ఫ్ కి నేను ప్రెసిడెంట్.. ఎక్కడ భూమి ఇస్తుందనేది ప్రభుత్వానిదే నిర్ణయం..

## కామారెడ్డి జిల్లా అదనపు రెవిన్యూ నూతన. కలెక్టర్ గా వి. విక్టర్ పదవి బాధ్యతలు స్వీకారణ.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్ 29.24.

అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ పదవీ బాధ్యతలు స్వీకరించారు. తొలుత జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డి.శ్రీనివాస్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కలను అందించారు.

## పేలుళ్లపై విచారణకు చర్యలు: షాద్‌నగర్ ఏసిపి రంగస్వామి

చౌడమ్మ గుట్ట పేలుళ్లపై స్థానికుల ఫిర్యాదుతో పరిశీలన
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో





షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ బాలాజీ టౌన్షిప్ కాలనీ సమీపంలో చౌడమ్మ గుట్టపై జరుగుతున్న పేలుళ్ల గురించి స్థానికులు తీవ్ర అసహనాన్ని వ్యక్తం చేశారు. ఈ పేలుళ్ల కారణంగా రాత్రి నిద్రలేని పరిస్థితి ఏర్పడిందని, భవనాలు కంపిస్తున్నాయని, రాళ్లు వాహనాలపై పడుతున్నాయని వారు ఆరోపించారు.ఏసిపి రంగస్వామి స్పందనస్థానిక ఏసిపి ఎన్.సి.హెచ్ రంగస్వామి, సీఐ విజయకుమార్, ఇతర పోలీసులు మంగళవారం ఘటన స్థలాన్ని పరిశీలించారు. స్థానిక నేతలు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, లంకాల రాఘవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానికులు భారీ ఎత్తున చౌడమ్మ గుట్ట వద్దకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏసిపి రంగస్వామి నిర్వాహకులను పిలిచి మాట్లాడి, అనుమతి నిబంధనలు పాటించేందుకు ఆదేశించారు.ప్రత్యేక విచారణ ఆదేశంపేలుళ్లపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నందున ఏసిపి రంగస్వామి సీఐ విజయ్‌కుమార్‌కు ప్రత్యేక విచారణ జరపాలని ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఏమైనా జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.స్థానికుల డిమాండ్‌బాలాజీ టౌన్షిప్ కాలనీవాసులు పోలీస్ స్టేషన్లో లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. వారు అర్ధరాత్రి కూడా పేలుళ్లు జరుగుతున్నాయని, భవనాలు కంపిస్తున్నాయని, ఈ ఘటనలపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## కల్తీ కల్లు సేవించి యువకుడు మృతి..



కల్తీ కల్లు దుకాణాన్ని ధ్వంసం చేసిన గ్రామస్తులు ప్రాణం ఖరీదు 3లక్షలు వెల కట్టిన కల్తీకల్లు వ్యాపారులు పట్టించుకోని పోలీస్, ఎక్సైజ్ శాఖ అధికారులు
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి /అచ్చంపేట :-

కల్తీ కల్లు సేవించి డిగ్రీ చదువుతున్న విద్యార్థి మృతి చెందిన ఘటనలో గ్రామస్తులు ఆగ్రహంతో కళ్ళు దుకాణాన్ని ధ్వంసం చేశారు. ఈ ఘటన బల్మూరు మండలం కొండనాలు గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన అనిల్ (23) అనే యువకుడు హైదరాబాదులో డిగ్రీ చదువుతున్నాడు. దసరా సెలవుల్లో సొంత ఇంటికి వచ్చి మరుసటి రోజు నుంచే గ్రామంలో విక్రయించే కల్లు సేవించి దానికి బానిస అయ్యాడు. కల్తీ కల్లు కోసం తాపత్రయపడుతూ నిత్యం తాగి రోడ్లపై సొలుతూ తిరిగేవాడు. సోమవారం సాయంత్రం కూడా కల్లు దుకాణం వద్ద అపస్మారక స్థితిలో పడి ఉండడాన్ని గుర్తించిన స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.దీంతో మృతదేహాన్ని కల్లు దుకాణం ముందు ఉంచి ఆగ్రహంతో ఆ కల్లు దుకాణాన్ని ధ్వంసం చేశారు. దీంతో గ్రామంలో కొద్దిసేపు తీవ్ర గందరగోళ వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న సిఐ రవీందర్ ఘటన స్థలానికి చేరుకొని బాధితులకు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా బాదిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎలాంటి అనుమతులు లేకుండా విచ్చలవిడిగా కల్తీకల్లును అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని తద్వారా యువత కల్తీకల్లుకు బానిసై దొంగతనాలకు కూడా పాల్పడుతున్నారని మండిపడ్డారు. కలుషిత నీటితోనే ఆల్ఫాజోలం, సిహెచ్ వంటి ప్రమాదకరమైన మత్తు పదార్థాలను అధికమోతాదులో వాడుతూ కల్తీకల్లు యువతకు అంటగడుతున్నారని ఆరోపించారు. కాగా ఈ విషయంలో బాధితులను బెదిరింపులకు గురి చేసి ఫిర్యాదు ఇవ్వకుండా ప్రాణం ఖరీదుకు మూడు లక్షలు ఇస్తామంటూ ముందుగా 50వేలు బలవంతంగా అంటకట్టినట్లు తెలిసింది.

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు
### వెంటనే విడుదల చేయాలని డిమాండ్



టీఎస్ఎస్ఓ కడ్తాల్ మండల అధ్యక్షుడు పాలకుర్ల రేవంత్ గౌడ్
ప్రజా గొంతుక,/ రంగారెడ్డి జిల్లా బ్యూరో

పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌లను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని టిఎస్ఎస్ఓ కడ్తాల్ మండల అధ్యక్షుడు పాలకుర్ల రేవంత్ గౌడ్ డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఈ ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు దాదాపు రూ.7,500 కోట్లను దాటాయని, కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బకాయిలను విడుదల చేయడంలో నిర్లక్ష్యం వహిస్తూ పేద విద్యార్థుల భవిష్యత్తుపై ప్రతికూల ప్రభావం చూపుతున్నారని ఆరోపించారు.డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ పూర్తి చేసిన వేలాది మంది విద్యార్థులు పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ మరియు స్కాలర్‌షిప్ లేమి వల్ల సర్టిఫికెట్ల కోసం ఫీజు చెల్లించాలని విద్యార్థులపై ఒత్తిడి పెంచారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఈ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని రేవంత్ హెచ్చరించారు.

## సంక్షేమ సంఘం సభ్యులను అభినందించిన మాజీ ఎమ్మెల్యే

కుత్బుల్లాపూర్
ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, కుత్బుల్లాపూర్ 131 డివిజన్, పద్మా నగర్ ఫేజ్ - 1 కాలనీ సంక్షేమ సంఘం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మంగళవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ సీనియర్ నేత కూన శ్రీశైలం గౌడ్ ను తన నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిసి కాలనీ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. సంక్షేమ సంఘాలతోనే కాలనీల అభివృద్ధి సాధ్యమవుతుందని, కాలనీలో ఎటువంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, కాలనీ అభివృద్ధికి తాను కృషి చేస్తానని వారికి మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కేకేఎం ట్రస్ట్ చైర్మన్, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీనివాస్ గౌడ్ , కాలనీ సంక్షేమ సంఘం నాయకులు సత్తిరెడ్డి, దయాకర్, ముత్యాలు, వెంకటేశ్వరరావు, శివ నాగిరెడ్డి, ఖాసీం పీరా, జై సింహా రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి, దేవేందర్ రెడ్డి, ప్రసాద్, అరవింద్, సత్యం, క్రిష్ణా రావ్, వేణుమోహన్, సుబ్బారెడ్డి, రంగసుబ్బయ్య, భాస్కర్ రెడ్డి, రమణారెడ్డి, సందీప్ రెడ్డి, ఠాకూర్ వినోద్ సింగ్, సుబ్బారావు, సురేందర్ రెడ్డి, సంగమేశ్వర రావు, శ్రీనివాస్, ప్రభంజన్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కరాచారి, చంద్రశేఖర రావు, నాగరాజు, రాజేష్, వినోద్ రాజు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 5న తెలంగాణ
### ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం



షాద్‌నగర్‌లో తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమ సమితి సమావేశం నిర్ణయాలు ప్రజా గొంతుక /అక్టోబర్ 29/రంగా రెడ్డి జిల్లా బ్యూరో

షాద్‌నగర్ పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో మాజి జెడ్పీటీసీ, తెలంగాణ ఉద్యమ కారుడు పంది వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ఉద్యమ కారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమ కారుల సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఒక సంఘం ఏర్పాటు చేయాలని, అది పూర్తిగా రాజకీయాలకు అతీతంగా ఉండాలని తీర్మానించారు.సభలో నవంబర్ 5 మంగళవారం నాడు నాగులపల్లి రోడ్డులో వాద్యాల వసంత రెడ్డి కన్వెన్షన్ హాల్ లో తెలంగాణ ఉద్యమ కారుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమ్మేళనంలో 69 నాటి తొలి దశ ఉద్యమకారుల సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు ప్రకటించారు.అడహాక్ కమిటీ:,సలహాదారులు: కళ్లెం నరసింహ రెడ్డి, రాంబల్ నాయక్, మగులాల్ నాయక్, ఎమ్మె సత్తయ్యగౌరవ అధ్యక్షులు: పినపాక ప్రభాకర్, మిట్టు నాయక్‌చైర్మన్: పంది వెంకట్రామిరెడ్డివైస్ చైర్మన్‌లు: అర్ల యాదయ్య, జాంగారి రవికన్వీనర్లు: నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణకో కన్వీనర్లు: మహ్మద్ సిరాజుదీన్, జాంగారి నరసింహకోఆర్డినేటర్: దిలీప్ కుమార్ఈ సమావేశంలో రాంబల్ నాయక్, కళ్లెం నరసింహ రెడ్డి, మంగులాల్ నాయక్, నక్కల వెంకటేష్ గౌడ్, మన్నె నారాయణ, పినపాక ప్రభాకర్, ఆర్ల యాదయ్య, అనందేశ్వర్ రెడ్డి, మహ్మద్ సిరాజుదీన్, జాంగారి నరసింహ, దిలీప్ కుమార్, బాబు రావు, బాలరాజు, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలిసిన అదనపు కలెక్టర్ మెంచునగేష్.

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా మెంచు నగేష్. బాధ్యతలు స్వీకరణ



జిల్లా కలెక్టర్, గారి సలహాలు సూచనలు, వివిధ శాఖల అధికారుల సమన్వయంతో.

అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించడానికి విశేష కృషి చేస్తా. అదనపు కలెక్టర్ మెంచు నగేష్. ప్రజాగొంతుక న్యూస్ (మెదక్ ప్రతినిధి):

మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ గా నియమితులైన మెంచునగేష్ మంగళవారం మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భం గా కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ .మెంచు నగేష్ మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలనలో కలెక్టర్ గారి సూచనలు సలహాలు పాటిస్తూ వివిధ శాఖల అధికారుల సమన్వయంతో అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు చేరవేసేందుకు విశేష కృషి చేస్తానని తెలిపారు,అనంతరం నర్సాపూర్ ఆర్డీవో గా బాధ్యతలు స్వీకరించిన మహిపాల్ రెడ్డి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు,అదనపు కలెక్టర్గా బాధ్యతలు చేపట్టిన,మెంచు నగేష్ కు జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులు సిబ్బంది పూల బొకేలు శాలువాలతో శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్ఎఫ్ఐ నిరసన: బీఆర్ఎస్, కాంగ్రెస్ పాలన పై విమర్శలు




ఫరూక్ నగర్ తహసిల్దార్ కార్యాలయం వద్ద విద్యార్థుల నిరసన
ప్రజా గొంతుక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో

రంగారెడ్డి జిల్లా ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాల పై తీవ్ర విమర్శలు చేశారు. 8,300 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ బకాయిలు చెల్లింపులు నిలిపివేసి విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని అన్నారు. మంగళవారం వందలాది విద్యార్థులతో కలిసి ఫరూక్ నగర్ తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.విద్యార్థుల సమస్యలు మరియు ప్రభుత్వ వైఫల్యాలుశ్రీకాంత్ మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వమూ టీఆర్ఎస్ బాటలోనే వెళ్తోందని ఆరోపించారు. తెలంగాణ వ్యాప్తంగా 8,300 కోట్ల, రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 730 కోట్ల స్కాలర్షిప్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. బకాయిలు చెల్లించకపోవడంతో కళాశాలలు సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సర్టిఫికెట్లు లభించక అధిక చదువులు చేయలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రభుత్వానికి ఎస్ఎఫ్ఐ డిమాండ్లుకాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో స్కాలర్షిప్ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఇప్పటి వరకు తగిన చర్యలు తీసుకోకపోవడం విచారకరమని విమర్శించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం కళాశాల యాజమాన్యాలతో చర్చించి వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కార్యదర్శులు సుమయిర్, శివ సాగర్, అఖిల్, యశ్వంత్, తరుణ్, చందు, మాస్ మహేందర్, ఫారన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ కార్డ్ అప్డేట్ కోసం అందుబాటులోకి పోస్ట్ ఆఫీస్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భారతీయ डाक India Post

ప్రయాణ టిక్కెట్‌ను బుక్ చేసుకోవడం నుండి బ్యాంక్ ఖాతా తెరవడం వరకు, ఇప్పుడు ఆధార్ తప్పనిసరి. అనేక ప్రభుత్వ సేవలను పొందేందుకు ఆధార్ ఒక ముఖ్యమైన పత్రం. ఇది భారతదేశంలోని ప్రతి పౌరుడికి ప్రభుత్వం ఇచ్చిన గుర్తింపు..భారతదేశం అంతటా ప్రజలకు ఆధార్ కార్డ్ సంబంధిత సేవలను అందించడానికి దేశవ్యాప్తంగా మొత్తం 13,352 ఆధార్ నమోదు, అప్‌డేట్ కేంద్రాలు ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఆధార్ కార్డును అప్‌డేట్ చేయడంలో ప్రజలు నిరంతరం సమస్యలను ఎదుర్కొంటున్నందున సమస్య నుండి బయటపడేందుకు పోస్టాఫీసులలో కూడా ఆధార్ సంబంధిత సేవలను పొందవచ్చని ఇండియా పోస్ట్ తన ఎక్స్ సైట్‌లో పోస్ట్ చేసింది.ఆధార్ కేంద్రం లేకపోవడంతో ఆధార్‌ను అప్‌డేట్ చేసేందుకు ప్రజలు పెద్ద క్యూలో వేచి ఉండాల్సి వస్తోంది. దీన్ని అడ్డుకునేందుకు కేంద్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రజల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని పోస్టల్ శాఖ కూడా ఆధార్ సంబంధిత సేవలను అందించడం ప్రారంభించిందని తపాలా శాఖ వెబ్‌సైట్‌లో పేర్కొంది.నోటిఫికేషన్ ప్రకారం.. పోస్టాఫీసులలో రెండు రకాల ఆధార్ నమోదు, అప్‌డేట్ సేవలను అందుబాటులో ఉంటాయి. ఆధార్ ఎన్‌రోల్‌మెంట్‌లో వ్యక్తుల బయోమెట్రిక్ సమాచారాన్ని ఎలక్ట్రానిక్‌గా నమోదు చేయడం ద్వారా ఈ సేవను ఉచితంగా పొందవచ్చు. ఆధార్ అప్‌డేట్‌లో ఎవరైనా తమ పేరు, ఇమెయిల్ చిరునామా, మొబైల్ నంబర్, ఇంటి చిరునామా, పుట్టిన తేదీ, ఫోటో, ఐరిస్ ఏదైనా పొరపాటు లేదా గడువు ముగిసినట్లయితే అప్‌డేట్ చేసుకోవచ్చు.ఈ సేవ భారతదేశంలోని 13,352 కేంద్రాలలో అందుబాటులో ఉంది. ఇప్పుడు ఈ సేవ కోసం తపాలా కార్యాలయాలు అందుబాటులో ఉంటాయి.

# డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చుదాం.

ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మెదక్ ను డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

ప్రజాగొంతుకన్యూస్ (మెదక్ ప్రతినిధి):




తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో మరియు పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి డ్రగ్ అబ్యూస్ ఇన్ యూత్ అనే శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల విద్యాశాఖ వారు విజయవంతంగా శిక్షణ కార్యక్రమం పూర్తి చేసుకున్నారు,మంగళవారం యాంటీ డ్రగ్ సోల్జర్ పోస్టర్లు మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ చేతులమీదుగా విడుదల చేశారు,ఈ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం మహమ్మారిగా మారిందని , దీని ద్వారా యువత వారి జీవితాలను మరియు వారి కుటుంబాలను సర్వనాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ డ్రగ్ సమస్యను అరికట్టాలంటే కేవలం పోలీస్ వ్యవస్థ మాత్రమే కాకుండా వారితో పాటుగా వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు, సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకొని మాఫియాను అరికట్టాలని తెలియజేశారు,డ్రగ్ సరఫరా చేసేవారు, తీసుకున్న వ్యక్తులు, మీ ఏరియాల్లో తారసపడినట్లయితే వెంటనే %ు+ూచీదీ% టోల్ ఫ్రీ నెంబర్ 1908 కి తెలియజేయాలని, మెదక్ ను డ్రగ్ ఫ్రీ మెదక్ గా మార్చాలని కోరారు,ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాధా కిషన్, కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి సతీష్ కుమార్, రాకేష్ కుమార్ పాల్గొన్నారు.

# పెండింగ్ లో ఉన్న 8300 కోట్లు స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలిభారత విద్యార్థి ఫెడరేషన్-(ఎస్ఎఫ్ఐ)

జిల్లా కేంద్రంలోనీ ఐ.బి చౌరస్తాలో చేపట్టిన ఫీజుదీక్ష కు ప్రైవేట్ కాలేజీ ల మద్దతు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




మంగళవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఫీజు దీక్ష నిరసన కార్యక్రమం విద్యార్థులతో కలిసి నిర్వహించినారు తెలంగాణ రాష్ట్రంలోనీ విద్యారంగా సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలి.తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఐ.బి.చౌరస్తాలో విద్యార్థులతో కలిసి ఫీజుదీక్ష నిర్వహించినారుమంచిర్యాల జిల్లా అధ్యక్ష-కార్యదర్శి దాగం శ్రీకాంత్,ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ. ప్రైవేట్ జూనియర్ డిగ్రీ కళాశాల యాజమాన్యాలు మద్దతు తెలపడం చాలా సంతోషమని రాష్ట్రంలో 8,300 కోట్లు స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ పెండింగ్ లో ఉన్నాయని,దీనివల్ల పేద మధ్యతరగతి విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలలో చదువుకునే విద్యార్థులు చదువు పూర్తి చేసుకొని పై చదువులు చదువుకోవడానికి వెళ్లాలంటే కొన్ని ప్రైవేట్ యాజమాన్యాలు ఫీజు రియంబర్స్మెంట్ రాలేదు కాబ్బటి పూర్తి డబ్బులుచెల్లించి సర్టిఫికెట్లు తీసుకోవాలనీ ఒత్తిడి చేస్తున్నారని, దానివల్ల పేద విద్యార్థులు డబ్బులు చెల్లించలేక, పై చదువులు చదువుకోలేక విద్యను మధ్యలో ఆపేసే పరిస్థితి ఏర్పడుతుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్స్ నిధులను విడుదల చేయాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగా సమస్యలను అతి ముఖ్యంగా మంచిర్యాల జిల్లాలో విద్యారంగా సమస్యలను పరిష్కరించాలి. లేనియెడల రానున్న రోజులలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు, పెద్ద ఎత్తున కార్యక్రమాలు,ఎమ్మెల్యే కార్యాలయాలు ముట్టడిస్తాం అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఆకాంక్ష,హరిప్రియ,వెంకటేష్ రాంచరణ్, సతీష్, జూనియర్ డిగ్రీ కళాశాల యాజమాన్యం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటు హక్కు నమోదు చేసుకోండి

/బంగారపు లింగస్వామి బిజెపి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్



ఉమ్మడి వరంగల్- ఖమ్మం- నల్గొండ లో జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓట్లను నమోదు చేసుకోవాలని, జాతీయ వాదులకు తమ మద్దతు తెలిపాలని చౌటుప్పల్ మున్సిపాలిటీలోని తంగేడపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రభుత్వ ఉపాధ్యాయులను బిజెపి భువనగిరి పార్లమెంటు కన్వీనర్ శ్రీ బంగారపు లింగస్వామి కోరారు. ఉద్యోగ హామీల అమలులో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు తప్పనిసరిగా ఓటు నమోదు చేసుకోవాలి తెలియజేయడం జరిగింది. దేశ సమైక్యత, జాతీయత, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే టి పి యు ఎస్అభ్యర్థిని రేపు జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పోలోజు శ్రీధర్ బాబు, కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ఆలెచిరంజీవి, ఉడుగు వెంకటేశం గౌడ్ ఉబ్బు బుచ్చయ్య, కట్ట కృష్ణ, కణతాల అశోక్ రెడ్డి, తౌర్పునూరు కృష్ణ, కొండూరు దుర్గయ్య బత్తుల రాజశేఖర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# సమగ్ర ఇంటి సర్వేను పక్క సమాచారం తో నిర్వహించాలి. జిల్లా కలెక్టర్.

ప్రజాగొంతుక కామారెడ్డి ప్రతినిధి కరుణాకర్. అక్టోబర్. 29.24.





సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే కార్యక్రమాన్ని నిర్వహించుటకు ప్రతీ ఇంటింటి సర్వే చేపట్టాలని, ఏ ఒక్క ఇల్లు కూడా తప్పి పోకుండా సర్వే చేయాలని అన్నారు. సర్వే కోసం ఎన్యుమారేటర్ లను నియమించాలని, వారికి శిక్షణ ఇవ్వాలని తెలిపారు. ఎన్యుమరెటర్లకు అపాయింట్మెంట్ ఉత్తర్వులు జారీచేయాలని సూచించారు. ప్రభుత్వం జారీచేసిన ప్రశ్నావళి లోని అన్ని అంశములకు సంబంధించిన వివరాలు ఎన్యుమారెటర్లు సేకరించాలని తెలిపారు. ప్రతీ ఎన్యుమారెటర్ కు అన్ని అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. మండల ప్రతేక అధికారులు ఎన్యుమరేషన్ పై పర్యవేక్షణ ఉండాలని అన్నారు. ఏన్యుమరేషన్ కు అవసరమైన సామాగ్రి సమకూర్చాలని తెలిపారు. మండల స్థాయిల్లో ఏన్యుమారెటర్లకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సర్వేను పకడ్బందీగా, పక్కగా నిర్వహించాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సి. పి. ఒ. రాజారాం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి కూరగాయల మార్కెట్ ఉద్యమ నేత కామ్రేడ్ గుండా మల్లేష్ పేరు పెట్టాలి

సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకటస్వామి

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




బెల్లంపల్లి సిపిఐ పట్టణ కార్యాలయం భాశెట్టి గంగారాం విజ్ఞాన్ భవన్లో మంగళవారం సమావేశం నిర్వహించినారు, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మిట్టపల్లి వెంకట్ స్వామి మీడియాతో మాట్లాడుతూ బెల్లంపల్లిలో నూతనంగా నిర్మించిన కూరగాయల మార్కెట్ భవనానికి జాతీయ నాయకులు భారత రాష్ట్రపతి పదవికి పోటీ చేసిన మహనీయులు గడ్డం వెంకట్ స్వామి గారి పేరు పెట్టడం సరైనది కాదని, ఎందుకంటే ఈ కూరగాయల మార్కెట్ భవనానికి వారికి ఎలాంటి సంబంధం లేదని, స్థానికుడైన ఉద్యమ నేత నాలుగు సార్లు ఎమ్మెల్యేగా చేసి నిజాయితీకి నిదర్శనమై అక్రమార్చనకు తావులేకుండా ఉమ్మడి అదిలాబాద్ జిల్లా పోరాట కెరటం అయినటువంటి అమరజీవి కామ్రేడ్ గుండా మల్లేష్ గారి పేరు పెట్టడం సరైనదని డిమాండ్ చేశారు, బెల్లంపల్లి మున్సిపల్ కౌన్సిల్ తీసుకున్న నిర్ణయాన్ని భారత కమ్యూనిస్టు పార్టీగా మేము ఖండిస్తున్నాం, కనుక ఈ విషయాన్ని పునసమక్షించి మరొకసారి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేసి గుండా మల్లేష్ గారి పేరును నామకరణం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నామన్నారు, లేనియెడల రిలే నిరాహార దీక్షలు అన్ని పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలిపినారు, పట్టణ కార్యదర్శి ఆడేపు రాజమౌళి మాట్లాడుతూ ఇంతకుముందు ఈ విషయమై కలెక్టర్, ఎమ్మెల్యే, ఆర్డిఓ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మార్వో, చైర్ పర్సన్, వీరందరికీ కూడా మెమొరండం ఇవ్వడం జరిగిందన్నారు, కూరగాయల మార్కెట్ ఏర్పడింది గుండా మల్లేష్ ద్వారా కనుక ఆ మార్కెట్ సముదాయానికి గుండా మల్లేష్ పేరు పెట్టడం సమంజసం కౌన్సిలర్లు దీనికి మద్దతు ఇవ్వాలని వారిని కోరుతున్నాము, కూరగాయల మార్కెట్ కు గుండా మల్లేష్ పేరు పెట్టని ఎడల ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని మార్కెట్ భవనానికి పేరు పెట్టేంత వరకు పోరాటాలు ఆపబోమని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బొల్లం పూర్ణిమ, బికెఎంయు జాతీయ సమితి సభ్యులు అక్కపల్లి బాపు, బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ, బెల్లంపల్లి పట్టణ సహాయ కార్యదర్శి కొంకుల రాజేష్ జిల్లా బికెఎంయు జిల్లా కార్యదర్శి గుండచంద్ర మాణిక్యం, బెల్లంపల్లి పట్టణ ప్రచార కార్యదర్శి పుట్ట శ్రీను, నాయకులు శంకర్ తదితరులు పాల్గొన్నారు

# బస్సుసౌకర్యంకల్పించాలని ఆర్టీసీడిపోడిఎంను కలిసి,వినతిపత్రంఅందజేసిన....

ఎం మధు కుమార్. ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల



గద్వాల ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీ కృష్ణని గద్వాల డిపోలోని వారి కార్యాలయంలో మాజీ జేఏసీఉస్మానియాయూనివర్సిటీవిద్యార్థినాయకులు ఎం.మధు కుమార్ కలిసిజోగులాంబగద్వాల ఉండవెల్లి మండలం లోనిఅన్నిగ్రామాలప్రజలకు రవాణా సౌకర్యం లేనందునఆర్టీసీబస్సును నడపాలని డిపో మేనేజర్ మురళీకృష్ణకు వినతిపత్రంఅందజేశారు. ఈ సందర్భంగా మధు కుమార్,మాట్లాడుతూజిల్లా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ప్రభుత్వంఅమలు చేస్తున్న ఉచిత బస్సుపథకాన్నిజోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్,నియోజకవర్గ పరిధిలోని ఉండవల్లి మండలప్రజలకుమరియుమహిళలకురవాణా సౌకర్యం కల్పించి ఉద్యోగులు,నిరుద్యోగులు, నిత్యావసరాల నిమిత్తం నిత్యం,ఎంతో మంది వ్యాపారాలు చేసుకునే మండల పరిధిలోని గ్రామాల ప్రజల రవాణా సౌకర్యం కొరకు ఆర్టీసీ బస్సును కల్పించిఅమలుచేయాలని మనవి చేయడం జరిగింది.దానికి ఆర్టీసీ డిపో మేనేజర్ మురళీకృష్ణ సానుకూలంగాస్పందించి అతి త్వరలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కొత్త బస్సులుడిపోలకిరాగానే అమలు చేస్తామని హామీఇవ్వడంజరిగిందనిమధుకుమార్,మీడియాకు తెలియజేశారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండల కేంద్రంలో విజయ గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో ధన్వంతరి జయంతి వేడుకలు గ్రామీణ వైద్యుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. యొక్క సమావేశానికి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షులు గట్టు సుధాకర్ అధ్యక్షతన వహించడం జరిగినది. గట్టు సుధాకర్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల ఆరాధ్య దైవం ధన్వంతరి కాబట్టి ఈ యొక్క వేడుకలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. దేవతలకే వైద్యుడు ధన్వంతరి అని తెలిపారు.ఈ యొక్క వేడుకలకు చౌటుప్పల్ మండలం లోని వివిధ గ్రామాల గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు. గ్రామీణ వైద్యుల సంఘం ప్రతి సంవత్సరం ఈ యొక్క వేడుకలు నిర్వహిస్తుందని దానిలో భాగంగా మంగళవారం రోజు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ధన్వంతరి స్వామికి పూజా కార్యక్రమాలు నిర్వహించి గ్రామీణ వైద్యులకు పండ్లు ఫలాలు నైవేద్యం ప్రసాదాలు అందజేశారు. గ్రామీణ వైద్యులు ధన్వంతరి పూజా కార్యక్రమంలో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. గ్రామీణ వైద్యులు అందరూ ఐకమత్యంగా ఉండి గ్రామీణ వైద్యుల సంఘానికి తోడ్పాటు అందిస్తూ సంఘానికి ఐక్యతకు ముందు ఉండాలని సూచించారు. సంఘ సభ్యులకు ఎవరికైనా ఎటువంటి ఇబ్బంది కలిగిన ఏదైనా సమస్య వచ్చినట్లయితే సంఘం మొత్తం ముందుండి సంఘం యొక్క సభ్యుల కొరకు సంఘం ముందు ఉంటుందని తెలియజేశారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య జోనల్ అధ్యక్షులు బొమ్మిడి సత్తిరెడ్డి గౌరవాధ్యక్షులు గంగాపురం సత్యనారాయణ పసుల యాదయ్య నిమ్మల యాదగిరి సాతిరి శ్రీధర్ మండల ఉపాధ్యక్షులు మైలారం రాజు ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్ పరమేష్ మంత్రి యాదగిరి మెండ మల్లేష్ భవనాఋషి లింగాల వెంకటేశం నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు 10 లక్షలు కాదు

అంబేద్కర్ అభయ హస్తం 12లక్షలు ఇస్తామని హామీ ఇచ్చిమరిచారు ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి.మంద అశోక్




బోనకల్ మండలం కేంద్రంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఇరుగు జానేసు మాజీ మండల అధికార ప్రతినిధి మర్రి ప్రేమ్ కుమార్ ఆనాడు గ్రామ గ్రామాన ఎన్నికల ప్రచారంలోని ఇది దళిత బంధు 10 లక్షల రూపాయల కాదు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే అంబేద్కర్ అభయ హస్తం కింద 12 లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేసిన గెలిచిన తర్వాత దళిత బంధువు లేదు అంబేద్కర్ అభయహస్తం నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని అదేవిధంగా దళితులను ఆదుకోవాలని ఇప్పుడు దళితులను ఆదుకోకుండా దళిత బంధువు పోయే అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షల రూపాయలు ఎప్పుడు ఇస్తారు ఎప్పుడు నెరవేరుస్తారు దళితులకు చేతులు జోడించి ఏ పార్టీలో ఉన్నా ప్రతి ఒక్క దళితుడు ఈ దళిత బంధం కాదు అంబేద్కర్ అభయ అర్థం కింద 12 లక్షల రూపాయలు ఎప్పుడు ఇస్తారని ఈ ప్రభుత్వాన్ని నిలదీయాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

# మూసి ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించాలి.

జహంగీర్ సిపిఎం జిల్లా కార్యదర్శి డిమాండ్  వలిగొండ అక్టోబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.




మూసి ప్రాంతాన్ని ప్రత్యేక జోన్ గా గుర్తించి నిధులు విడుదల కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ డిమాండ్ చేశారు మంగళవారం సిపిఎం మండల ఎనిమిదవ మహాసభ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెల రాజయ్య కూర శ్రీనివాస్ ల అధ్యక్షతన జరిగింది ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి. జహంగీర్ మాట్లాడుతూ ఉమ్మడి నల్గొండ జిల్లాలో మూసి జల కాలుష్యాన్ని  అరికట్టేందుకు ఎన్ని ఎస్టీపీలు పెడతారో ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు ప్రభుత్వం మూసి పట్ల మూసి ప్రాంత ప్రజల పట్ల ఏ మాత్రం  చిత్తశుద్ధి ఉన్న మూసి ప్రాంతాన్ని స్పెషల్ జోన్ గా గుర్తించి ప్రత్యేక నిధులు కేటాయించి ఈ ప్రాంత ప్రజలకు మూసి జల కాలుష్యం నుండి విముక్తి కల్పించాలని డిమాండ్ చేశారు మూసి విషయంలో ప్రభుత్వం వెంటనే అఖిలపక్షాన్ని పిలవాలని మూసిలో కలుషితం.చేస్తున్న వారిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు  అదేవిధంగా బస్వాపూర్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలని సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించిందని బస్వాపురం ప్రాజెక్టును ఎప్పుడు పూర్తి చేస్తారు అనేది ప్రభుత్వం దగ్గర స్పష్టత ఉందా అని ప్రశ్నించారు బస్వాపూర్ ప్రాజెక్టు పనుల పూర్తి కోసం సిపిఎం ఒక్కరోజు దీక్ష చేపట్టబోతుందని తెలిపారు ఈ మహాసభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ బట్టుపల్లి అనురాధ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు మండల కార్యదర్శి సిర్పంగి స్వామి పిఎన్ఎమ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు  గంటపాక శివ ఈర్లపల్లి ముత్యాలు పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు తుర్కపల్లి సురేందర్,చీర్క శ్రీశైలం రెడ్డి మెరుగు వెంకటేశం, కూర శ్రీనివాస్, కలుకూరి రామచందర్ మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి కందడి సత్తిరెడ్డి,గాజుల ఆంజనేయులు,మొగిలిపాక గోపాల్,కొండే కిష్టయ్య, ఏలే కృష్ణ,కలుకూరి ముత్యాలు, కవిడే సురేష్, బుగ్గ చంద్రమౌళి దుబ్బ లింగం, భీమనబోయిన జంగయ్య, తదితరులు పాల్గొన్నారు

## మంచిర్యాల ఆర్.డి.ఓ.గా బాధ్యతలు స్వీకరించిన జి.శ్రీనివాసరావు



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల, జిల్లా  అక్టోబర్.30 2024 :

మంచిర్యాల రాజస్వ మండల అధికారిగా జి.శ్రీనివాస్ రావు మంగళవారం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా కలెక్టర్ కుమార్ కుమార్ దీపక్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వలక్ష్యం

దేగల  అంజయ్య  వలిగొండ అక్టోబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.



ప్రజాపాలనను. అందిస్తూ ప్రతి క్షణం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్షాలు విమర్శించడము విడ్డురంగా ఉందని కాంగ్రెస్ జిల్లా సీనియర్ నాయకుడు దేగల అంజయ్య యాదవ్ అన్నారు ప్రజల కోసం పని చేసే పాలకులను అడ్డుకొని రాజకీయ ప్రయోజనాలను పొందాలనుకొనే పార్టీలు నాయకులకు పరాభావం తప్పదని ఆయన తెలిపారు మూసి ప్రక్షాళన హైడ్రా వంటి చర్యలు ప్రజల బాగోగులను దృష్టిలో ఉంచుకొని చేపట్టినవేవని అన్నారు గత పది సంవత్సరాలలో రాష్ట్రము  అదొగతి పాలుకావడానికి కారణమైన వారు ఇప్పుడు ప్రతిపక్షములో ఉండి అనవసరమైన ఆరోపణలు విమర్శలు చేయడం హాస్యపదమని తెలిపారు ఇప్పటికైనా రాజకీయ ప్రయోజనాలను వదిలివేసి ప్రజల కోసము రేవంత్ రెడ్డి సారధ్యములో ప్రజాప్రభుత్వం చేపడుతున్న పనులకు సహకారం అందించాలని సూచించారు

## రాష్ట్రస్థాయి అండర్ -14 వాలీబాల్ పోటీలకు ఎంపికైన నేనావత్ ప్రసాద్

ప్రజా గొంతుక అక్టోబర్ 29 డివిజన్ ప్రతినిధి వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



నేరేడు గొమ్ము తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థి నేనావత్ ప్రసాద్ ఆదివారం నాడు 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ భాగంగా వాలీబాల్ అండర్-14 బాలుర విభాగంలో నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియం లో ఉమ్మడి జిల్లాల టోర్నమెంట్ నిర్వహించగా ఆ టోర్నమెంట్ లో మంచి ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయి ఎంపిక అయ్యారు. రాష్ట్రస్థాయిలో ఎంపికైన నేనావత్ ప్రసాద్ ను పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను విద్యార్థిని అభినందిస్తూ క్రీడలపై ఆసక్తితో ఎప్పటికప్పుడు క్రీడలో తన నైపుణ్యాన్ని మెరుగుపరుస్తున్నాడని ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను అన్నారు. రాష్ట్రస్థాయిలో ఎంపిక కావడం ప్రసాద్ పట్ల పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందం ప్రసాద్ కు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో రాష్ట్రస్థాయి కాకుండా జాతీయస్థాయిలో ప్రపంచ స్థాయిలో తన ప్రతిభను చాటుకునే విధంగా ఆటల్లో చురుగ్గా పాల్గొనాలని ఫిజికల్ డైరెక్టర్ కేతావత్ శ్రీను అన్నారు.

## హాజీపూర్ మండలంలో ఘనంగా దండారీ ఉత్సవాలు

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా



మంగళవారం హాజీపూర్ మండలం నాగారం,మోర్రిగూడెం, చిన్నగోపాల్ పూర్, గ్రామాల్లో దండారీ ఉత్సవాలు ఘనంగా సాగుతున్నాయి.సంప్రదాయ దుస్తులతో ఆదివాసీలు,దీపావళి పండుగ సందర్భంగా గోండు తెగకు చెందిన ఆదివాసీలు దండారీ ఉత్సవాలకు ఆదివారం శ్రీకారం చుట్టగా నాలుగు రోజుల పాటు వైభవంగా నిర్వహిస్తారు. కుటుంబ సభ్యులు, స్థానికులతో కలిసి ఆరాధ్య దేవతకు ప్రత్యేక మొక్కులు చెల్లించుకుంటున్నారు. ప్రత్యేక వేషధారణలతో సంప్రదాయ నృత్యాలు చేస్తూ చిన్న ,పెద్ద, ఆడ, మగ తేడా లేకుండా, భక్తి పాటలతో దేవుళ్లను కొలిచారు. దీపావళి మరుసటి రోజు దండారీ ఉత్సవాల్లో భాగంగా గంగ  బి. స్నానాలు ఆచరించి పూజలతో ముగిస్తారు. వేడుకల తోపాటు దప్పుల చప్పుళ్లు వినే దూరం వరకు కూడా ఎలాంటి సమస్యలు ఉండవని, ఉత్సవాల అనంతరం పంట కోతలు ప్రారంభిస్తామని ఆదివాలు తెలిపారు. నాగారం దండారీ అధ్యక్షుడు పెంద్రం మారు, పెంద్రెం సోనేరావు, గౌడె శ్రావణ్, కొడప అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వే పై ఉపముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్

సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి.... రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లునవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణసర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలిసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్కప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్. 29.24.






రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.  ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ, ఎస్టీ, ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాలను వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.  ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామ, మండల, జిల్లా స్థాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10 శాతం ఇండ్లను ర్యాండంగా ఎంచుకొని డేటా వివరాలు తనిఖీ చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారిని నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్, సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు.  సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు, మార్గదర్శకాలు, ముద్రణ, స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు.  సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను  గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని,  నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పురోగతిని జిల్లా వారీగా ఏ రోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.కరీంనగర్ నుంచి పాల్గోన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి  పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణపై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేయాలని అన్నారు.  సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు.  సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ అయ్యే విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.విసి లో పాల్గొన్న రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు.  సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని,  ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసి వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,  జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.  జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని,  ఏ ఇల్లు మిస్ కాకుండా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టిక్కర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోప్యత పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.అనంతరం ధాన్యం కొనుగోలుపై మంత్రి ఉత్తమ్ కుమార్ సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు.  జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు.ఈ వీడియో సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణా రావు, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్, అదనపు కలెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, వి.విక్టర్, ఇతర అధికారులు, పాల్గొన్నారు.

# గత పాలకులు చేసిన అప్పులు తీర్చే పనిలో ఉన్నాం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క.......

**ప్రజా గొంతుక న్యూస్ /బోనకల్ ప్రతినిధి. మంద అశోక్**










మేము18 గంటల పాటు పనిచేస్తున్నాం.ఎన్ని ఇబ్బందులు ఉన్నా రాష్ట్ర ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రానివ్వముదేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలి . రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు.వ్యవసాయ ఆదాయంతో పాటు మరో ఆదాయ మార్గం కోసం ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు.ప్రతి సభ్యురాలికి సబ్సిడీపై 2 పాడి పశువులు పంపిణీ.ఇందిరా మహిళా డెయిరీ ద్వారా పాలతో నెలకు 25 కోట్ల సంపాదనకు అవకాశం.ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క. గత పాలకులు ఏడు లక్షల కోట్ల అప్పు చేసి ఖర్చులు పెట్టి పోయారు.. వాటిని తీర్చే పనిలో మేము ఉన్నామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మధిర మండల కేంద్రంలో ఇందిరా పాల ఉత్పత్తి కేంద్రం లోగో ప్రారంభ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతి నిమిషం ప్రజల కోసమే ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది, ప్రతిరోజు 18 గంటల పాటు పనిచేస్తున్నాం, ఎన్ని ఇబ్బందులు ఉన్నా ప్రజల అవసరాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామని డిప్యూటీ సీఎం అన్నారు.దేశం మన వైపు చూసేలా ఇందిరా మహిళా డెయిరీ విజయం సాధించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సిరిపురంలో 26 కోట్ల అంచనా వ్యయంతో సిరిపురం నుండి నెమలి వరకు చేపట్టిన రోడ్డు విస్తరణ, పటిష్ట పనులకు శంకుస్థాపన చేసారు. మధిర రెడ్డి గార్డెన్స్ లో ఇందిరా డెయిరీ లోగో ఆవిష్కరించి మహిళా సంఘాల సభ్యులతో ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ మధిర అసెంబ్లీ సెగ్మెంట్ సంబంధించి మహిళల చేత పాల వ్యాపారం చేయించేందుకు 2011లో రూపకల్పన చేసుకున్న ఇందిరా మహిళా డెయిరీ ఆకాంక్ష నేడు నెరవేరుతుందని అన్నారు.గతంలో ఆహార ధాన్యాలు దొరకకపోవడం వల్ల దేశంలో కోట్ల మంది ప్రజలు ఆకలితో మరణించారని, దీనిని గమనించిన దేశ తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ పంచవర్ష ప్రణాళికలో వ్యవసాయానికి ప్రాధాన్యత కల్పించారని, ఆయన వేసిన పునాదులతో అనేక నీటిపారుదల ప్రాజెక్టులు నిర్మించు కున్నామని, దీని వల్ల నేడు మనకు సరిపోయే ఆహార ధాన్యలే కాకుండా ప్రపంచానికి ఎగుమతి చేసే స్థాయికి మన దేశం ఎదిగిందని అన్నారు.నాగార్జునసాగర్ బహుళ సార్థక ప్రాజెక్టు ద్వారా మధిర నియోజక వర్గం పరిసర ప్రాంతాల్లో ఆయకట్టు నీరు రావడం వల్ల పంటలు పండిస్తూ, పిల్లలను చదివిస్తున్నారని అన్నారు. వ్యవసాయ ఆదాయానికి తోడు పాడి రైతుల ఆదాయం జత చేస్తే కుటుంబాలు మరింత నిలదొక్కుకుంటాయనే ఆలోచనతో ఇందిరా మహిళా మహిళా డెయిరీను 2011 లో రూపకల్పన చేయడం జరిగిందని అన్నారు. మధిర ప్రాంతం పరిధిలో వ్యవసాయాధారిత జీవనం తప్ప మరో దారి లేదని, దీనిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. నాగార్జునసాగర్ తో పాటు కట్టలేరుపై, మున్నేరుపై ఆనకట్ట నిర్మించుకొని సాధ్యమైనంతవరకు వ్యవసాయాన్ని అభివృద్ధి చేసుకున్నామని, డ్రిప్ ఇరిగేషన్ కూడా తయారు చేసుకున్నా మని అన్నారు. మహిళలు పాడి పరిశ్రమలపై దృష్టి సారించి ఆదాయం సంపాదించేలా స్వశక్తి మహిళా సంఘాలచే పాడి పరిశ్రమ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని అన్నారు. కుటుంబంలో తండ్రి వ్యవసాయం ద్వారా ఆదాయం సమకూరిస్తే, తల్లి పాడి పశువుల ద్వారా కొంత ఆదాయం సంపాదించి కుటుంబం మెరుగైన జీవనం సాగించేందుకు సహాయపడుతుందని ఇటువంటి అనేక ఉదాహరణలు మనందరికీ తెలుసని అన్నారు.కుటుంబం దగ్గర డబ్బులు ఉంటే పిల్లలను మంచి చదువులు చదివిస్తారని, చదువు కున్న పిల్లలు కుటుంబాల స్థితిగతులను పూర్తిగా మారుస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఇందిరా మహిళా డెయిరీ ద్వారా మహిళలకే పాడి పశువులు అందించి, పాల సేకరణ నుంచి ప్యాకింగ్, బైప్రోడక్ట్ (వెన్నె, మజ్జిగ, పెరుగు నెయ్యి, స్వీట్స్) ఉత్పత్తి, మార్కెటింగ్ చేసి లాభాలు పొంది మహిళలు పంచుకోవాలనే కలతో ఈ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీ ఏర్పాటు కోసం 9.5 ఎకరాల స్థలం సేకరించి భూమి పూజ కూడా చేసామని, ప్రత్యేక రాష్ట్ర విభజన ఉద్యమాలు, గత ప్రభుత్వం మహిళల పట్ల ఆలోచన లేకుండా ఈ డెయిరీనీ పక్కన పడేసిందని అన్నారు. ఈ ప్రాజెక్టు ఆపడంతో పాటు మహిళల 500 రూపాయల తినేసారని గతంలో తప్పుడు ప్రచారాలు కూడా చేశారని, మహిళలు ఇచ్చిన డిపాజిట్ సొమ్ము ఎవరు కొట్టేయకుండా జాగ్రత్తగా కాపు కాయడం జరిగిందని, నేడు దాదాపు 40 లక్షల రూపాయలు అందుబాటులో ఉన్నాయని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం రాగానే మొదటి సమావేశం ఇందిరా మహిళా డెయిరీ పైనే నిర్వహించామని అన్నారు. 20 వేల మహిళలు ఇందిరా మహిళా డెయిరీలో సభ్యులుగా ఉన్నారని, వీరికి తల రెండు పాడి పశువులు అందిస్తామని, దీని ద్వారా రోజు దాదాపు 2 లక్షల 40 వేల లీటర్ల పాలు ఉత్పత్తి అవుతుందని, నెలకు 25 కోట్లకు పైగా మహిళలు సంపాదించే అవకాశం ఉందని అన్నారు. పాలు మాత్రమే కాకుండా మజ్జిగ నెయ్యి వెన్నె స్వీట్స్ అమ్మకాలు కూడా కలిపితే సంవత్సరానికి ఇందిరా మహిళా డెయిరీ టర్నోవర్ 500 కోట్లు దాటుతుందని అన్నారు. దేశం మొత్తం ఇందిర మహిళా డెయిరీ వైపు చూసేలా అభివృద్ధి సాధించాలని, ప్రతి కుటుంబంలో ఉన్న బిడ్డ చదువుకోవాలని, కుటుంబ అవసరాల కోసం ఎవరి దిక్కు చూసే పరిస్థితి రావద్దని, ఇతరులకు సాయం చేసే దిశగా కుటుంబాలు ఎదగాలని, ఆ దిశగా ఇందిరా మహిళా డైరీ విజయం సాధించాలని ఉప ముఖ్యమంత్రి కోరారు.ప్రజల ఆశీర్వాదంతో గత ప్రభుత్వం పెట్టిన ఆర్థిక ఇబ్బందులను సైతం అధిగమిస్తున్నా మని, గతంలో చేసిన అప్పుల భారం ప్రస్తుత ప్రభుత్వంపై పడిందని, ఈ భారం అధికంగా ఉన్నప్పటికీ ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలను అమలు చేస్తూ ముందుకు పోతున్నామని, దసరా నాడు బల్క్ మిల్క్ చిల్లింగ్ సెంటర్ ను ప్రారంభించామని, దీపావళి సందర్భంగా ఇందిరా మహిళా డెయిరీ లోగో ఆవిష్కరణ చేశామని అన్నారు. దేశంలో మరే డెయిరీ సాధించని లక్ష్యాలను ఇందిరా మహిళా డెయిరీ విజయాలు సాధించాలని అమూల్ డైరీ విజయ డెయిరీ హెరిటేజ్ డెయిరీలను మించి మనం వ్యాపారం చేయాలని, ఆ రోజు కూడా వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా డెయిరీలో పాల ఉత్పత్తి నుంచి విక్రయం వరకు మహిళలే ఉండేలా కార్యాచరణ తయారు చేశామని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ ద్వారా ప్రాజెక్టు రిపోర్టు తయారు చేశామని 5 మండలాల్లోనీ నిరుద్యోగ యువతకు పశువుల దాణా తయారీ, ప్యాకింగ్ సరఫరా యూనిట్లు ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువులకు అవసరమైన దాన పచ్చి గడ్డి ఇంటి దగ్గరికి వచ్చే విధంగా ఆలోచన చేస్తున్నామని అన్నారు. పశువుల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి అంబులెన్స్ కూడా ఏర్పాటు చేస్తామని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా. వేణు మనోహర్ ఇందిరా మహిళా డెయిరీ చైర్మన్ అన్నపూర్ణ మహిళా సంఘాల సభ్యులు ప్రజాప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను అసభ్య కరంగా మాట్లాడిన స్టేట్ బ్యాంక్ మేనేజర్

**చెక్కులు,పాస్ బుక్కులు ముఖానికేసి కొట్టడం ఎంత వరకు సమంజసంవెంటనే బ్యాంక్ మేనేజర్ ను పదవి నుంచి తొలగించాలి డీసీసీ ఉపాధ్యక్షులు భీంరెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్**



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బ్యాంకు మేనేజర్ విధి నిర్వహణలో భాగంగా బ్యాంకుకు వచ్చిన కస్టమర్లను అనేక ఇబ్బందులు పెడుతున్నారని బ్యాంకుకు వచ్చిన కస్టమర్లు అన్నారు. ఈ విషయం కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,బ్లాక్ బి అధ్యక్షులు కర్రె భరత్ కుమార్, మాజీ ఎంపిపి.అంజలయ్య గౌడ్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుప్పలి వెంకటేశం లకు విన్నవించగా వారు మేనేజర్ పై మండిపడ్డారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మహిళలను అసభ్య కరంగా మాట్లాడడం అదేవిధంగా మనీ విత్ డ్రా గాని ఈ ఫార్వర్డ్ గానీ బ్యాంక్ స్టేట్మెంట్లకు నెలలు తరబడి తిప్పడం సమంజసం కాదని హెచ్చరించారు. ముఖ్యంగా మహిళలను అసభ్యంగా మాట్లాడడం చెక్కులు పాస్ బుక్కులు ముఖానికేసి కొట్టడం ఎంత వరకు సమంజసం అని అన్నారు.ఇలాంటి మేనేజర్ ను పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే ఈ సమస్యను వికారాబాద్ జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ యాదగిరి దృష్టికి తెలియజేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జలీల్ బాయ్,నాగని ఎల్లయ్య,మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు నాగని ఆంజనేయులు,గణపురం కృష్ణయ్య, కొమ్ము శ్రీనివాస్,పోతగళ్ల కృష్ణ, వెంకట్,మొగులయ్య మరియు మహిళా సంఘం నాయకులు,రైతు సోదరులు ఉన్నారు.

# డాక్టర్ నిర్లక్ష్యంతో బాలుడు మృతి

ప్రజా గొంతుక న్యూస్/ జమ్మికుంట టౌన్



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ కేంద్రం లో ఉన్న పిల్లల హాస్పిటల్ జమ్మికుంట మండలం బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రియాన్స్(11 నెలలు) తండ్రి నరేష్ తనకు జ్వరం వాంతుల తో సోమవారం రోజున హాస్పిటల్లో జాయిన్ కావడం జరిగింది, డాక్టర్ పరీక్షించి నార్మల్ ఫివర్ అని చెప్పి బాలుడు ని ఒకరోజు అడ్మిట్ చేయమని సూచించడంతో బాలుని కుటుంబ సభ్యులు అడ్మిట్ చేయడం జరిగింది, నేడు డిఛార్జ్ చేస్తానని చెప్పడం జరిగింది రాత్రి కుటుంబ సభ్యులు సిబ్బందితో బాబు ఏడుస్తున్నాడు అని ఎంత చెప్పినా పట్టించుకోలేదు బాబుకు సీరియస్ కావడంతో డాక్టర్ సుమారు నాలుగు గంటల వ్యవధిలో వచ్చి వరంగల్ హాస్పిటల్ కి రిఫర్ చేయగా తీసుకువెళ్ళడం జరిగింది ఆసుపత్రికి చేరుకున్న తరువాత డాక్టర్ పరిశీలించి బాలుడు మృతి చెందాడు అని చెప్పడం జరిగింది. గంట ముందు తీసుకువస్తే బ్రతికేవాడు అని చెప్పడం జరిగింది. ఏది ఏమైనా హాస్పిటల్ నిర్లక్ష్యం వల్ల బాలుడు మృతి చెందడం బాధాకరం గా కుటుంబ సభ్యులు భావించి తిరిగి హాస్పిటల్ వద్దకు మృతదేహాన్ని తీసుకువచ్చి ఆవేదనతో ఆందోళనకు దిగడం జరిగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు జమ్మికుంట హాస్పిటల్ లో ఆందోళనకు దిగారు. విషయం తెలుసుకున్న జమ్మికుంట పోలీసులు వచ్చి వారి కుటుంబ సభ్యులతో మాట్లాడాగ కేసు నమోదు చేయమని చెప్పడం జరిగింది. ఇప్పటికైనా ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోగలరు.

# వివిధ రాష్ట్రాల పర్యటనలో అరుదైన రికార్డులు సాధించిన జానపాటి నగేష్ యాదవ్.

**ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపోడు..**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బోడపాడు గ్రామానికి చెందిన జానపాటి నగేష్ యాదవ్ వివిధ రాష్ట్రాల పర్యటనలు చేసి అరుదైన రికార్డులు సాధించినట్లు మంగళవారం తెలిపారు.జానపాటి నాగేష్ 22 సంవత్సరాల వయసులో ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా దేశంలోని 12 రాష్ట్రాలలో పర్యటించి ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్, అనంతరం 23 సంవత్సరాల వయసులో దేశంలోని 14 రాష్ట్రాలలో పర్యటించి ఇంటర్నేషనల్ రికార్డ్స్ లో స్థానం సంపాదించినట్లు తెలియజేశారు.జానపాటి నగేష్ తన సొంత వాహనం లేకుండా కేవలం ప్రజా రవాణా వ్యవస్థ ద్వారా దేశంలోని వివిధ రాష్ట్రాలలో పర్యటించి అక్కడి ప్రజల జీవన విధానం, అక్షరాస్యత,విద్య,వైద్యం, ఆహారపు అలవాట్లు, సంస్కృతి సాంప్రదాయాలను గురించి అధ్యయనం చేయడానికి 2019 నుండి దేశంలోని కేరళ,రాజస్థాన్, హర్యానా,గోవా,పంజాబ్,ఉత్తర ప్రదేశ్,చండీగఢ్,ఢిల్లీ,తమిళనాడు,కర్ణాటక,ఆంధ్ర ప్రదేశ్ తదితర రాష్ట్రాలలో పర్యటించినట్లు జానపాటి నగేష్ యాదవ్ తెలియజేశారు.

# సుపాక గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

ప్రజాగొంతుక :అక్టోబర్ 29 : కోటపల్లి




కోటపల్లి మండలం" సుపాక" గ్రామంలో మంగళవారం నాబార్డ్ వారి సౌజన్యంతో "తెలంగాణ గ్రామీణ బ్యాంకు" ఆధ్వర్యంలో ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు రైతులకు, స్వయం సహాయక సంఘం సభ్యులకు, గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు లో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి, పథకాల గురించి, రుణాల గురించి, లోన్స్ గురించి ముఖ్యంగా సామాజిక భద్రతా పథకాల గురించి జీవన జ్యోతి భీమ యోజన పథకం, సురక్ష భీమా పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం ఇన్సూరెన్స్ ల పథకాల గురించి మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా, పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిర్సా మేనేజర్ సుశాంత్ కుమార్ మాట్లాడుతూ, ఖాతాదారులకు ఆన్లైన్ మోసాల పై అవగాహన కల్పించారు. బ్యాంకు పనితీరు ఖాతాదారుల సమస్యల పరిష్కారం కొరకు పిర్యాదు చేయాల్సిన అధికారులు మరియు వారి టోల్ ఫ్రీ వివరాలగురించి తెలియజేసారు. బ్యాంకు పేరిట వివిధ మోసాలని అరికట్టడమే లక్ష్యంగా ఈ సమావేశం నిర్వహించడం జరిగిందని, ప్రజలందరు దీనిపై అవగాహన కలిగి ఉండి తెలియనివారికి తెలియజేయాలని కోరారు. రైతులకి ఎలాంటి అనుమానం వచ్చిన నేరుగా బ్యాంకు కి వచ్చి సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిర్సా శాఖా మేనేజర్ సుశాంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్, మరియు సిఎస్పీలు కాసర్ల విజయ్ కుమార్, అంబాల సుధాకర్, టిపిఎస్ సంతోష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# మళ్లీ మూతపడనున్న క్యాతనపల్లి రైల్వే గేట్

నవంబర్ 1 నుండి 7 వరకు తప్పని ప్రయాణికుల తిప్పలు

మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే గేట్ నవంబర్ 1 నుండి ఏడు రోజులు మూసివేనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు గేట్ నెంబర్ 57 రైల్వే నిర్మాణ పనుల కోసం మూసివేనున్నట్లు పేర్కొన్నారు ప్రయాణికులు రైల్వే శాఖ అధికారులకు సహకరించాలని కోరారు


SOUTH CENTRAL RAILWAY

No: C/15/LC gates/2024

Office
SSE/P.Way
Dt: 29.10.

To
Mandal Revenue officer Mancherial
Municipal Commissioner Mancherial,
Municipal Commissioner Kyathanpally,
Sub Inspector of Police (Civil)Ramakrshnaur ,
Depot manager / RTC / Mancherial,

Sub: Closing of LC gate No.57 at Km 255/21-23 against road Traffic From 06:00 hrs 01.11.2024 to 18:00 hrs of 07.11.2024 for HOBCM work: reg

* * *

The LC gate No. 57 at Km 255/21-23 at between MCI-MMZ will be closed for road traffic for seven days i.e. on 06:00 hrs of 01.11.2024 to 18:00 h 07.11.2024 due to HOBCM work.

This is for your information please.

Copy to: Sr.DEN/N/SC for information please
Copy to: ADEN/RDM for information please.
Copy to: ASTE/BPA for information please.
Copy to: SS/MCI,MMZ for information please.



# కొత్త రేషన్ కార్డుల కోసం ప్రజలు ఎదురుచూపులు



ఆమ్ ఆద్మీ పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు ::ఎస్ డి ఎల్ విజయ్ ఆంటోనీప్రజా గొంతుక ప్రతినిధి/ ఖమ్మం

కొత్త రేషన్ కార్డులు కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇంకా కొత్త రేషన్ కార్డులు కూడా ఇవ్వలేకపోవడంతో ప్రజలు అసహనానికి గురవుతున్నారు. అధికారంలోనికి వచ్చి సంవత్సరం గడుస్తున్న కూడా రేషన్ కార్డులు ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తాం అంటూనేరు తప్ప ఇంతవరకు రేషన్ కార్డులు పేద ప్రజలకు ఇవ్వలేదు. కొత్త రేషన్ కార్డులు లేకపోవడంతో ప్రభుత్వ పథకాలు అందుకోలేకపోతున్నారు. కాబట్టి ప్రభుత్వం తక్షణమే కొత్త రేషన్ కార్డులు వెంటనే పేద ప్రజలకు ఇవ్వాలని ఖమ్మం జిల్లా ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు విజయ్ ఆంటోనీ ప్రభుత్వాన్ని కోరారు.

# అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన డి.వేణు




ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) గా డి.వేణు మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని అదనపు కలెక్టర్ ఛాంబర్ లో బాధ్యతలు స్వీకరించారు.రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల చేసిన బదిలీలలో భాగంగా ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ గా పని చేస్తున్న డి.వేణు ను పెద్దపెల్లి జిల్లాకు బదిలీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ కోయ శ్రీ హర్ష ను అదనపు కలెక్టర్ మర్యాద పూర్వకంగా కలిశారు.

# దాడికి పాల్పడి ఉద్యోగిని కఠినంగా శిక్షించాలి





ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి (టీచర్) అతి క్రూరంగా బాధిత కుటుంబాన్ని గాయపరచడం సమంజసం కాదు

కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ : వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం అంతారం గ్రామంలో బాధ్యతగల ప్రభుత్వ ఉద్యోగంలో ఉండి (టీచర్) అతి క్రూరంగా వేపూరి చంద్రమౌళి కుటుంబంపై దాడికి పాల్పడి తీవ్రంగా గాయపరిచిన కావలి బసయ్యను శాశ్వతంగా ఉద్యోగం నుండి తొలగించాలని అడిషనల్ కలెక్టర్, డీఈఓ ఆఫీస్,ఎస్పీ ఆఫీసులో వినతి పత్రాలు సమర్పించడం జరిగింది.ఇతను పనిచేస్తున్నది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చౌడపూర్ లో గ్రేడ్ 2 తెలుగు పండితుడు గా పనిచేస్తున్నాడు. వెంటనే ఉన్నత అధికారులు తగిన చర్యలు తీసుకోని కఠినంగా శిక్షించాలని బాధితులు ఆరోపించారు.

# నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రం సదాశయ, ఫౌండేషన్ఆధ్వర్యంలో...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

అన్నిదానాలోకెల్ల నేత్రదానం మహా గొప్ప దానమని , సదాశయ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లింగమూర్తి రాష్ట్రకార్యదర్శి డాక్టర్ మేర్గు.భీష్మాచారి, ప్రచార కార్యదర్శి కె ఎస్ వాసు మండల కార్యదర్శి క్యాతం మల్లేశం అన్నారు. ఓదెల(రామకృష్ణాపూర్) చెందిన మెరుగు శంకర్ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ఇటీవల మృతిచెందగా, ఆయన నేత్రాలను కుటుంబ సభ్యులు భార్య అరుణ కొడుకు కోడలు ప్రసాద్.సౌజన్య .ప్రవీణ్ .రాజేశ్వరి కూతురు అల్లుడు ప్రవళిక మహేందర్ మనమలు మనమరాలు దానం చేశారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మేర్గు. భీష్మాచారి ఆధ్వర్యంలో సంస్మరణ సభ ను నిర్వహించారు. నేత్రదాత కు ఘన నివాళులు అర్పించి మాట్లాడారు. నేత్ర, అవయవ, దేహదానంపై వారు అవగాహన కల్పించారు. అపోహాలు వీడి, నేత్రదానం చేయడానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అనంతరం నేత్రదాత కుటుంబానికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సారంగం.రా%శీ%నారాయణ.మల్లేశంపాపయ్య నేత్రదాత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. వీరిని ఫౌండేషన్ అధ్యక్షులు శ్రవణ్ కుమార్ సాన రామకృష్ణారెడ్డి నూక రమేష్.పృధ్విరాజ్ వినోద్.అభినందించారు.

# విద్యుత్ పనులకు నిధులు మంజూరు



ప్రజా గొంతుక అక్టోబర్ 29 డివిజన్ ప్రతినిధి సిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

అత్యవసర పనులకు మొదటగా ప్రాధాన్యత నియోజకవర్గంలో ఎక్కడ కూడా లో వోల్టేజి సమస్య ఉండొద్దు.నాణ్యమైన, భద్రతతో కూడిన విద్యుత్ అందించడమే నా ప్రధాన కర్తవ్యం. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద నియోజక వర్గ విద్యుత్తు శాఖ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా విద్యుత్ అధికారులు, సిబ్బంది విధులు నిర్వర్తించాలని అలా కాని పక్షంలో చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఓల్టేజీ సమస్యలు తలేత్తకూడదని, తీగలకు అల్లుకున్న చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు.33 కే వి లైన్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ ఉండాలి. కార్యక్రమంలో డి ఈ విద్య సాగర్,ల ఏ డి ఈ సైదులు, సాగర్ రెడ్డి,చింతపల్లి ఏ ఈ మురళీ కృష్ణ,దేవరకొండ ఏ ఈ రాజేష్, పిఏ పల్లి ఏ ఈ కావ్య,చందంపేట ఏ ఈ వినోద్, నేరుడుగొమ్ము ఏ ఈ సాయి ప్రకాష్,మల్లేపల్లి ఏ ఈ దేవోజీ, డిండి ఏ ఈ అస్లం పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన డా.కోట రాంబాబు....

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం లోని వారి క్యాంప్ కార్యాలయం నందు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు.

# యాచకుడికి ఐపీ (దివాలా దరఖాస్తు) నోటీసు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



ఖమ్మం జిల్లా బోనకల్‌లో గుడి ముందు భిక్షాటన చేసుకునే ఓ యాచకుడికి ఐపీ (దివాలా దరఖాస్తు) నోటీసు రావడం చర్చనీయాంశమైంది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం.గొల్లాల అశోక్ దంపతులు బోనకల్‌లోని సాయిబాబా ఆలయం వద్ద బిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇంటర్ చదువుతున్న కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె ఓణీల కార్యక్రమం సందర్భంగా ఆలయ నిర్వాహకులు కొంత డబ్బు ఇచ్చారు. దాన్ని భిక్షాటన చేసి దాచుకున్న డబ్బుతో కలిపితే మొత్తం రూ.50 వేలు అయింది.అశోక్ టిఫిన్ కోసం స్థానికంగా ఉన్న ఓ హొటల్‌కు వెళుతుంటాడు. ఈ క్రమంలో తనకు అత్యవసరంగా రూ.50 వేలు కావాలని హొటల్ యజమాని నర్సింహరావు కోరగా.అశోక్ ఇచ్చాడు. ఈ మేరకు ఆయన ప్రామిసరీ నోటు కూడా రాసిచ్చాడు. అయితే సదరు వ్యాపారి నర్సిహారావు వ్యాపారంలో నష్టాలపాలయ్యానంటూ రూ.2.75కోట్లకు ఐపీ దాఖలు చేశాడు. అందులో భాగంగా అశోక్‌కు కూడా ఐపీ నోటీసు వచ్చింది. ఇక తనకు డబ్బులు వచ్చే పరిస్థితి లేదని, తన కుమార్తె భవిష్యత్ ఏంటని అతను ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

# డిస్మిస్ ను వెంటనే ఎత్తివేయాలి




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సమస్యలు పరిష్కరించాలి తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పంతంగి వీరస్వామి గౌడ్

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి ఇప్పటికే డిస్మిస్ చేసిన 10 (పదిమంది) కానిస్టేబుల్ ని వెంటనే విధుల్లోకి తీసుకోవాలి ప్రభుత్వం డిస్మిస్ ని ఎత్తివేయాలి అని తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈరోజు మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. మొన్న 37 మందిని సస్పెండ్ చేశారు. ఆ సస్పెన్షన్ ఎత్తివేయాలి. పదిమందిని,( 10 మందిని డిస్మిస్ చేశారు) శాశ్వతంగా ఉద్యోగంలో తొలగించారు. వారి డిస్మిస్ వెంటనే ఎత్తివేయాలి. పోలీసు ఉద్యోగంలోవెట్టిచాకిరికి పనులు చేపియోద్దని తమ సమస్యలు పరిష్కరించాలని, ఒకే రాష్ట్రం ఒకే పోలీస్ విధానం అమలు చేయాలని కోరిన పోలీసు కుటుంబాలను, కర్కశంగా అరెస్టు చేసి డిస్మిస్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.ఎన్నికల సమయంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పోలీసుల బాధలు తెలుసు అని, ఊదరగొట్టి అధికారంలోకి వచ్చి ఇప్పుడు పోలీసులను డిస్మిస్ చేయడాన్ని తెలంగాణ సభ్య సమాజం తీవ్రంగా ఖండిస్తుంది. సాధారణంగా పోలీసు కుటుంబాలన్నీ బహుజన కుటుంబాలే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుజన కుటుంబాలు అంటే చిన్న చూపా తక్షణమే పోలీసులను విధుల్లోకి తీసుకొని, ఒకే రాష్ట్రం ఒకే పోలీసు విధానాన్ని అమలు చేయాలని పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# మహిళా కార్మికుల,ఉద్యోగుల పని స్థలాలలో భద్రత కల్పించాలి.ఐఎఫ్టియు





ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెంఅభయ కేసు లో సిబిఐ సత్వరమే దర్యాప్తును పూర్తి చేసి న్యాయం చేయాలికలకత్తాలో రెండు నెలల కిందట ఆస్పత్రిలో జరిగిన, కేరళలో హేమ కమిషన్ అయోధ్యలో పారిశుధ్య కార్మికులపై జరిగిన అత్యాచారం హత్య లను ఖండిస్తూ భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐ.ఎఫ్.టి.యు జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు కొత్తగూడెం రైటర్ బస్తి లో మహిళా కార్మికుల దగ్గర ప్రచారం నిర్వహించడం జరిగింది.ఐఎఫ్టియు జిల్లా కోశాధికారి మల్లికార్జున రావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా ఉపాధ్యక్షులు గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కేరళ ఘటన జరిగి రెండు నెలలు అవుతున్న సిబిఐ విచారణ చేసి సుప్రీంకోర్టు కు ఇచ్చిన తీర్పును నిర్లక్ష్యంగా వ్యవహరించడానికి తీవ్రంగా ఖండించాలని వారన్నారు. బడులలో, గనులలో, కారా?నాలలో , వివిధ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న మహిళ కార్మికుల, ఉద్యోగులకు రక్షణ లేకుండా పోయిందని వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత న్యాయస్థానాలకు ఉందని వారన్నారు.ఆర్ జె కార్ ఆస్పత్రిలో జరిగిన ఘటనలో ఎవరెవరి హస్తము ఉందో మొత్తం సమాజానికి తెలిసిన ఒక తాగుబోతు కుర్రోడిని ఆ కేసులో ఇరికించి చేతులు దులుపుకోవాలని ఆ ప్రభుత్వం,న్యాయస్థానాలు సిబిఐ భావిస్తుంది.తక్షణమే కలకత్తా లో జరిగిన అభయ ఘటనపై దోషులని కఠినంగా %శీ\% శిక్షించాలి,పని స్థలాలలో కార్మికులకు ఉద్యోగులకు రక్షణ కల్పించాలని,సిబిఐ విచారణ తక్షణమే పూర్తి చేయాలని ఈ ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ,రామకృష్ణ,సంధ్య,లక్ష్మి,నాగలక్ష్మి,కరుణ,వెంకన్న,లక్ష్మణ్,రాము తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారునికి పదివేలు ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి

కాల్వశ్రీరాంపూర్.మండలములోని ఇదిలాపూర్ గ్రామానికి చెందిన బాల్త సాహిత్ కుమార్ డొమెస్టిక్ ఇంటర్నేషనల్ క్రికెట్ కు ఎంపిక కావడంతో ఆయన శ్రీలంకలోని కొలంబోలో జరిగే అండర్ 19 డొమెస్టిక్ క్రికెట్ పోటీలలో ఆడుతున్నాడు. బాల్తసాహిత్ కుమార్ కుటుంబం నిరుపేదలు కావడంతో ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పందించి రూపాయలు పది వేల ఆర్థిక సహాయం చేయగా అట్టి రూపాయలను నగదు ను మంగళవారం మండల కేంద్రంలో బాల్తసాహిత్ కుమార్ తండ్రి బాల్క రవికి మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదనవేనసదయ్య, నాయకులు ఎండి మున్నీర్, అల్లం దేవేందర్, మాదాసు సతీష్, ఎండి రహీం ఖాన్, బద్రి, బొడ్డు పెల్లి సాయి తదితరులు ఉన్నారు.



# నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ...

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






నవంబర్ 6 నుంచి నిర్వహించే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పకడ్బందీగా చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు.ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, ఎస్సీ ,ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు.150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు.సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలని అన్నారు.ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వ ప్రతిని జిల్లా వారీగా ఏరోజు కారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.సిద్దిపేట నుంచి పాల్గోన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ,సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు.ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమని అన్నారు.అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, అన్ని మండలాలలో మండల స్పెషల్ ఆఫీసర్ ల ఆధ్వర్యంలో రేపు ఎనుమారటర్స్ మరియు సూపర్వైజర్ లకు ట్రైనింగు నిర్వహిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ, జిల్లా అధికారులు, సంబంధిత,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పారదర్శకంగా జరగాలి.డి.హెచ్.ఎన్. వర్మ.

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఇందిరమ్మ రాజ్య%శీ% నిర్మిస్తామని నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపే నాయకులు ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని చర్ల శాఖ నూతన కార్యదర్శి దొడ్డి హరి నాగవర్మ అన్నారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న లబ్ధిదారులను ఎంపిక చేసి ఇందిరమ్మ స్వరాజ్యం నిర్మించాలని ఆయన కోరారు. మంగళవారం స్థానిక బివిస్ రామయ్య భవన్లో బి నవీన్ అధ్యక్షతన జరిగిన చర్ల ద్వితీయ శాఖా మహాసభ లో ఆయన మాట్లాడారు. తొలుత ద్వితీయ శాఖ మహాసభను ఉద్దేశించి మండల కార్యదర్శి మచ్చ రామారావు మాట్లాడారు. ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజా ప్రతినిధులు అధికారులు అలసత్వం వహించొద్దని ఆయన సూచించారు. ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేసి విద్యా వైద్యం సక్రమంగా అందే విధంగా చూడాలని ఆయన సూచించారు మరో సీనియర్ కామ్రేడ్ కొంగు రమణారావు మాట్లాడుతూ తాగు సాగునీరు విషయంలో అధికారులు మీనమేషాలు లెక్కేస్తున్నారని అది సబబు కాదని ఆయన హెచ్చరించారు. ఎన్నో పోరాటాల ద్వారా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను నిలబెట్టుకోగలిగామని కానీ ఆ సిహెచ్ సి లోకి చాలినంత వైద్య సిబ్బందిని అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆయన మండిపడ్డారు. ఇప్పటికే నిర్మించి పోస్టుమార్టం గది ప్రారంభానికి నోచుకోవటం లేదని, లక్షల రూపాయల వ్యయంతో డయాలసిస్ సెంటర్ ను ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాటిని ప్రారంభించడానికి ప్రజాప్రతినిధులు ముందుకు రావడం లేదని ఏజెన్సీ ప్రాంతం అంటే ఇటు అధికారులకు అటు ప్రజాప్రతినిధులకు చులకనగా ఉందని ఇకనైనా ఏజెన్సీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని మచ్చ సూచించారు.

# ఇంటింటి సర్వే పక్కా నిర్వహణకు సన్నద్ధం కావాలి... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



కుటుంబాల సామాజిక ఆర్థిక విద్యా స్థితిగతులు తెలుసుకునేందుకు నిర్వహించే ఇంటింటి సర్వే కార్యక్రమాన్ని పక్కాగా చేపట్టేందుకు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపాలిటీ, సుల్తానాబాద్ ఎంపీడీవో కార్యాలయాలను సందర్శించి ఇంటింటి సర్వే నిర్వహణ సన్నద్ధతను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ రాష్ట్రంలోని కుటుంబాల ఆర్థిక, విద్య, సామాజిక స్థితిగతులను తెలుసుకునేందుకు ఇంటింటి సర్వే చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని, దీనికి తగిన విధంగా జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రతి 150 కుటుంబాలను సర్వే చేసేందుకు ఒక ఎన్యుమరేటర్ ను ఎంపిక చేయాలని, ఎన్యుమరేటర్ లకు అవసరమైన శిక్షణ కార్యక్రమాలు అందజేయాలని, ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వారికి అవసరమైన పరికరాలు రూట్ మ్యాప్ మొదలగు సహాయ సహకారాలు అందజేయాలని, ప్రభుత్వం నిర్దేశించిన మేరకు కుటుంబాల ఆర్థిక సామాజిక విద్యా స్థితిగతుల వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు తాలిపేరు ఆయకట్టు సాగు రైతుల సమావేశం

ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: తాలిపేరు ప్రాజెక్టు ఆయకట్టు కింద సాగు చేస్తున్న చర్ల, దుమ్ముగూడెం మండలాలకు చెందిన రైతులకు సమావేశం ఏర్పాటు చేయడమైనది అని ఇరిగేషన్ శాఖ అధికారులు ఒక ప్రకటనలో తెలియజేశారు. బుధవారం ఉదయం 10:30 గంటలకు చర్ల మండలం సత్యనారాయణపురం గ్రామంలోని తాలుపేరు ప్రాజెక్టు ఇరిగేషన్ శాఖ కార్యాలయంలో ఈ సమావేశం నిర్వహించబడునని, ఈ సమావేశానికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటారని తెలిపారు. కావున ఈ సమావేశానికి తాలిపేరు ఆయకట్టు కింద సాగు చేసే రైతులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నీటిపారుదల శాఖ డివిజన్ నెంబర్ 5 కార్యనిర్వాహక ఇంజనీరు కోరారు.

# క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుంది ఎమ్మెల్యే విజయరమణ రావు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :









సుల్తానాబాద్ మండలం భూపతిపూర్ గ్రామంలోని మహాత్మ జ్యోతిబా పూలే విద్యాలయంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి ఎంజెపి విద్యాలయాల టోర్నమెంట్స్, సెలక్షన్స్ ముగియడంతో ఎమ్మెల్యే విజయరమణ రావు ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపొందిన విద్యాలయాల జట్లకు స్థానిక నాయకులతో, ఉపాధ్యాయులతో కలిసి బహుమతులను అందించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ,దేహదారుధ్యానికి, మానసిక ఉల్లాసానికి క్రీడలు ఎంతగానో దోహదపడతాయని అన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని చెప్పారు. ఇందులో భాగంగానే సీఎం కప్ 2024 నిర్వహించడం జరుగుతుందన్నారు. అంతర్జాతీయ స్థాయిలో, ఒలంపిక్స్ క్రీడల్లో తెలంగాణ సత్తా చాటి చెప్పాలన్నది సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమన్నారు. రానున్న రోజుల్లో క్రీడాకారులకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మినుపల ప్రకాష్ రావు,లాబు రవి, అబ్బయ్య గౌడ్, సాయిరి మహేందర్, చిలుక సతీష్, జానీ, అబ్బయ్య గౌడ్ , వెంకటరమణ రావు,మరియు మాజీ సర్పంచ్ లు, మాజీ ఎంపీటీసీ లు మరియు పాఠశాల యాజమాన్యం, క్రీడాకారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో పేద విద్యార్థులపై చిన్నచూపు. మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్.

ప్రజా గొంతుక న్యూస్/ మంథని




అధికారంలోకి రాగానే మంథని ఎమ్మెల్యే అహంకారపూరితంగా మాట్లాడుతున్నాడని, ముత్తారం మండలంలోని కస్తూర్బా పాఠశాలల్లో విద్యార్థులు అస్వస్థతకు గురైతే పూర్తి వివరాలు తెలుసుకోకుండా మాట్లాడిన తీరే ఇందుకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను పరామర్శించిన ఆయన జరిగిన సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూర్బా గురుకుల పాఠశాల ఆవరణలో రెండు మూడు రోజుల క్రిందటే పరిశుభ్రత కోసం గడ్డి మందు కొట్టించారని, అయితే విద్యార్థులకు పనిష్మెంట్ పేరుతో గడ్డి తొలగించే పని అప్పగించడంతో అస్వస్థతకు గురైనట్లు తమకు పూర్తి సమాచారం అందిందన్నారు. అయితే విద్యార్థులు అస్వస్థతకు గురైతే పరామర్శించిన మంథని ఎమ్మెల్యే శీతాకాలం కావడంతో చలి ప్రభావంతో విద్యార్థులు అస్వస్థతగా గురయ్యారని, అస్తమా కారణమనే రీతిలో మాట్లాడారని, మంత్రిగా ఆయన మాట్లాడిన తీరు అవివేకానికి నిదర్శనమని అన్నారు. చలికాలంలో ఒక్కరో ఇద్దరో విద్యార్థులకు అస్తమా ఉంటే అస్వస్థతకు గురవుతారే కానీ పదుల సంఖ్యలో ఒకేసారి అస్వస్తతకు ఎలా గురవుతారనే విషయాన్ని ఆలోచన చేయకుండా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని గురుకులాల పనితీరు అధ్వాన్నంగా మారిపోయిందని, అక్కడక్కడా ఇలాంటి సంఘటనలే జరుగుతున్నాయని వాపోయారు. గురుకుల పాఠశాలల చదువుతున్న పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని అర్థం అవుతున్నారు. అలాగే ఉపాధ్యాయులు సైతం విద్యార్థులను పనిష్మెంట్ పేరుతో ఇబ్బందికి గురి చేయడం సరికాదన్నారు. ఈ విషయంలో విద్యార్థుల పట్ల చులకనగా మాట్లాడిన మంత్రి విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

## గుర్తుతెలియని వృద్ధుని మృతదేహం లభ్యం



వలిగొండ అక్టోబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండల పరిధిలోని నరసాయిగూడెం గ్రామంలోని జోసెఫ్ చెరువు వద్ద మంగళవారం సాయంత్రం గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు స్థానిక ఎస్సై వి యుగంధర్ గౌడ్ తెలిపారు. ఎస్సై. తెలిపిన వివరాల ఇలా ఉన్నాయి.వృద్ధుని వయస్సు సుమారు 55 నుండి 65 సంవత్సరాల వరకు ఉంటుందని ఎత్తు 5. 2. ఆకుపచ్చని నల్లని రంగు కలిగిన షర్టు బ్లూ కలర్ లుంగీ ధరించి ఉన్నాడని గుర్తుతెలియని మృతదేహం గా గుర్తించి కేసు నమోదు చేసుకొని శవాన్ని రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించామని ఇతనికి సంబంధించిన వారు. ఎవరైనా ఉంటే ఈ క్రింది నెంబర్లకు 8712662484, 8712662810 నెంబర్లను సంప్రదించాలని ఎస్సై వి. యుగంధర్ గౌడ్ తెలిపారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేను విజయవంతంగా నిర్వహించాలి...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

నవంబర్ 10 నుంచి వివరాలను ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :





రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మన జిల్లాలో చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ఆర్థిక, విద్య ,ఉపాధి, రాజకీయ , కుల సర్వే) ను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా లక్షల మంది జీవితాల్లో మార్పు వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని, ప్రతి ఇంటి నుంచి వివరాల సేకరణ జరగాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా సర్వే చేయాల్సిన ఇండ్లను గుర్తిస్తూ స్టిక్కర్ అంటించాలని, ప్రతి ఇంటికి నవంబర్ 2 నాటికి స్టిక్కర్ అంటించే కార్యక్రమం పూర్తి కావాలని కలెక్టర్ తెలిపారు. ఎన్యుమరేటర్లకు అవసరమైన సంపూర్ణ సామాగ్రిని అందజేయడం జరుగుతుందని, నవంబర్ 6 నుంచి 15 వరకు సర్వే ప్రక్రియ పూర్తయ్యే విధంగా ప్రణాళిక రూపొందించాలని అన్నారు. ప్రతి రోజు 15 నుంచి 25 కుటుంబాల సర్వే జరిగేలా చూడాలని అన్నారు. ఎన్యుమరేటర్లకు సర్వే నిర్వహించే సమయంలో సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, సూపర్ వైజర్ లు వారి పరిధిలో గల 10 మంది ఎన్యుమరేటర్ల సర్వే వివరాలను ఎప్పటికప్పుడు క్రాస్ చెక్ చేస్తూ ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్యుమరేటర్లు సేకరించిన వివరాలలో 10% వివరాలను సూపర్ వైజర్ క్రాస్ చెక్ చేయాలని అన్నారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే క్రింద ఏ ప్రాంతానికి ఎప్పుడు వస్తున్నామో ముందుగానే సమాచారం అందించాలని, సర్వే షెడ్యూల్, సర్వే సమయంలో ప్రజలు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు ,రేషన్ కార్డు ,ధరణి పాస్ పుస్తకాలు అందుబాటులో ఉంచుకోవాలని టాం టాం చేయాలని కలెక్టర్ ఆదేశించారు.నవంబర్ 10 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాల ఆన్ లైన్ నమోదు ప్రక్రియ ప్రారంభించాలని, ఎన్యుమరేటర్ల, డేటా ఎంట్రీ ఆపరేటర్లు కలిసి వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేస్తారని అన్నారు. గతంలో ప్రజాపాలన దరఖాస్తుల సమయంలో కొన్ని వివరాల నమోదులో తప్పులు జరిగాయని, ప్రస్తుతం డేటా ఎంట్రీ సమయంలో అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సూచించారు. ఆన్ లైన్ లో డేటా ఎంట్రీ పూర్తి చేసిన తర్వాత డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎన్యుమరేటర్ల సంతకాలు తీసుకుంటామని తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ పెద్దపల్లి జిల్లాలో నవంబర్ 25 నాటికి ఆన్ లైన్ లో వివరాల నమోదుతో సహ పూర్తి చేయాలని , దీనికి అవసరమైన మ్యాన్ పవర్ , లాప్టాప్ మొదలగు సామాగ్రి అందుబాటులోకి తెస్తామని తెలిపారు.పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్ ఈ ట్రైనింగ్ ప్రోగ్రాం పై పవర్ పాయింట్ ప్రజెంట్ చేశారు.ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి గంగయ్య ,ముఖ్య ప్రణాళిక అధికారి రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### నవంబర్ 6న చలో కొత్తగూడెం టి ఎమ్మార్పీఎస్ మహాసభను

## విజయవంతం చేయండి



సూర్యాపేట జిల్లా కేంద్రంలో కరపత్ర ఆవిష్కరణ చేసిన టి ఎమ్మార్పీఎస్ నాయకులు ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

నవంబర్ 6న నిర్వహించే చలో కొత్తగూడెం టిఎంఆర్పిఎస్ మహాసభను విజయవంతం చేయాలని టిఎంఆర్పిఎస్ జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగఅన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మంగళవారం రాజీవ్ నగర్ ఎస్సీ కమ్యూనిటీ హాల్లో కరపత్ర ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషపంగు సత్యం మాదిగ పాల్గొని ఈ సందర్భంగా మాట్లాడుతూ టిఎంఆర్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇటుక రాజు మాదిగ ఆదేశాల మేరకు టిఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరసనోళ్ల బాలరాజు మాదిగ నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా కొత్తగూడెం కేంద్రంలో లో నిర్వహించే జిల్లా మహాసభలను విజయవంతం చేయడానికి సూర్యాపేట జిల్లాలో 4 మండలాల నుండి అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ నాయకులను తరలించి కొత్తగూడెం మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ ఆత్మకూరు (ఎస్) మండల అధ్యక్షులు కొండ రవి మాదిగ, పెన్ పహాడ్ మండల అధ్యక్షులు నకరికంటి రాంబాబు మాదిగ, పెన్ పహాడ్ మండల నాయకులు నకిరేకంటి వెంకన్నమాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఈదుల పాండు, పిడమర్తి రవి, టి ఎమ్మార్పీఎస్ మహిళ నాయకురాళ్లు వల్దాసు సువార్త, గంగారపు దుర్గమ్మ,వల్దాసు ముత్తమ్మ నేరెళ్ల జానకమ్మ,బోడ స్రవంతి,తదితరులు పాల్గొన్నారు.

## క్యూబా దేశంపై అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలి...

సీపెల్లి రవీందర్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి




క్యూబా దేశంపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని సిఐటియు అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద ఫ్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ క్యూబా దేశంపై అమెరికా విధించిన ఆంక్షలను ఎత్తివేయాలి... సీపెల్లి రవీందర్ సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిక్యూబా దేశంపై అమెరికా ఆంక్షలు ఎత్తివేయాలని సిఐటియు అఖిలభారత కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఈరోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని అమర వీరుల స్థూపం వద్ద ఫ్లకార్డులతో నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ క్యూబా పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్బంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థికంగా,వాణిజ్యపరంగా క్యూబా దేశాన్ని దెబ్బతీస్తుందని, దీనివలన క్యూబా ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.విద్యుత్ ఉత్పత్తికి కావలసిన ఇంధనం సరాపరపై అమెరికా విధించిన ఆంక్షలు మూలంగా క్యూబా దేశంలో గత రెండు మాసాలుగా 80 శాతం మంది ప్రజలకు కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అదేవిధంగా విద్యుత్తుతో ఉత్పత్తి అయ్యే వస్తువులు సరుకులు ఉత్పత్తి కాకపోవడం మూలంగా ఫ్యాక్టరీలు మూతపడి ఉపాధి కోల్పోతున్నారు. ఈ రకమైన ఆర్థిక దిబ్బందనంతో క్యూబాను లొంగదీసుకోవాలని కుట్రతో అమెరికా వ్యవహరిస్తోంది.దీనిని విప్లవకారులైన క్యూబా ప్రజలు ప్రతిఘటిస్తూ పోరాడుతున్నారు. ఆ పోరాటాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అందుకే ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా క్యూబాకు సంఘీభావంగా ప్రతి ఒక్కరు నిలబడాలని కోరారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరుగుతున్న తరుణంలో క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొంకురి సాగర్,మద్దెల రాజయ్య,కుక్క అన్వేష్,బొంకురి శంకర్ ,జనగామ బన్నీ,శుక్ల తదితరులు పాల్గొన్నారు.జిల్లా సహాయ కార్యదర్శి సీపెల్లి రవీందర్ మాట్లాడుతూ, క్యూబా పై అమెరికా అనేక సంవత్సరాలుగా నిర్బంధాన్ని, ఆంక్షలను విధిస్తూ ఆర్థికంగా,వాణిజ్యపరంగా క్యూబా దేశాన్ని దెబ్బతీస్తుందని, దీనివలన క్యూబా ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.విద్యుత్ ఉత్పత్తికి కావలసిన ఇంధనం సరాపరపై అమెరికా విధించిన ఆంక్షలు మూలంగా క్యూబా దేశంలో గత రెండు మాసాలుగా 80 శాతం మంది ప్రజలకు కరెంటు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.అదేవిధంగా విద్యుత్తుతో ఉత్పత్తి అయ్యే వస్తువులు సరుకులు ఉత్పత్తి కాకపోవడం మూలంగా ఫ్యాక్టరీలు మూతపడి ఉపాధి కోల్పోతున్నారు. ఈ రకమైన ఆర్థిక దిబ్బందనంతో క్యూబాను లొంగదీసుకోవాలని కుట్రతో అమెరికా వ్యవహరిస్తోంది.దీనిని విప్లవకారులైన క్యూబా ప్రజలు ప్రతిఘటిస్తూ పోరాడుతున్నారు. ఆ పోరాటాలకు అండగా నిలబడాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని అందుకే ఈ తరుణంలో ప్రపంచవ్యాప్తంగా క్యూబాకు సంఘీభావంగా ప్రతి ఒక్కరు నిలబడాలని కోరారు. ఐక్యరాజ్యసమితి సమావేశాలు జరుగుతున్న తరుణంలో క్యూబా పై అమెరికా సామ్రాజ్యవాదం విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఐక్యరాజ్యసమితిలో తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బొంకురి సాగర్,మద్దెల రాజయ్య,కుక్క అన్వేష్,బొంకురి శంకర్ ,జనగామ బన్నీ,శుక్ల తదితరులు పాల్గొన్నారు.

## ర్యాగింగ్, గొడవలకు పాల్పడడం అనేది చట్టరిత్యా నేరం..

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి, అనవసరం గా భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు.ఉత్తమ డాక్టర్లు గా ఎదిగి జిల్లా మెడికల్ కళాశాలకు, తల్లితండ్రులకు మంచి పేరు తీసుకురావాలి.

మంచిర్యాల ఏసీపీ ఆర్. ప్రకాష్




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల మంగళవారం మెడికల్ కళాశాలలో ఏర్పాటు చేసిన యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్ అవగాహనా కార్యక్రమంలో భాగంగా ఏసీబీ ఆర్ ప్రకాష్ ముఖ్య అతిధిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ర్యాగింగ్, గొడవలకు పాల్పడడం అనేది చట్టరిత్యా నేరం, ఎవరైనా ర్యాగింగ్ కు పాల్పడినట్లైతే శిక్షార్హులు అవుతారన్నారు. కొంత మంది విద్యార్థులు ర్యాగింగ్ చేస్తూ, దాడులు చేస్తూ ఇతర విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారనే అన్నారు. గంజాయి, గుట్కా, సిగరెట్ వంటి ఇతర మత్తు పదార్థాలకు బానిసలైతే, మత్తులో జీవితాలు చిత్తు అవుతాయన్నారు. విద్యార్థిని, విద్యార్థులు మొదటగా చదువు పై దృష్టి సారించాలని, అనవసర సరదాలకు పోయి, కష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు. మీ తల్లిదండ్రులు మీ పైన పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా, కష్టపడి చదివి భవిష్యత్తులో ఉత్తమ డాక్టర్లుగా ఎదగాలని సూచించారు. ర్యాగింగ్, ఈవ్ టీసింగ్, గంజాయి వంటి ఇతర మాదకద్రవ్యాల జోలికి వెళ్ళి చట్టం ముందు నేరస్థులుగా నిలుబడవద్దన్నారు. విద్యార్థులు నూతన చట్టాల గురించి అవగాహన కలిగి, చట్టాలకు లోబడి ఉండాలని మెడికోలకు సూచించారు. మీ అందరికీ ఉజ్వల భవిష్యత్తు ఉండాలని కోరుకుంటున్నాను అన్నారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే డయాల్ 100 కు, స్థానిక పోలీస్ వారికీ పిర్యాదు చేయాలని, వెంటనే స్పందిస్తామని విద్యార్థులుకు సూచించారు ఈ కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ సులేమాన్, మంచిర్యాల పట్టణ ఇన్స్పెక్టర్ ప్రమోద్ రావు, ఎస్ ఐ లు సనత్, ప్రవీణ్, మెడికల్ కళాశాల ప్రొఫెసర్స్, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

### అభివృద్ధి పథంలో సీతారాంపురం ప్రాథమిక పాఠశాల



ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం: అధికారులు, ఉపాధ్యాయుల సమన్వయంతో అభివృద్ధి పథంలో సీతారాంపురం ప్రాథమిక పాఠశాల ముందుకు సాగుతుందని నరసాపురం కాంప్లెక్స్ పాఠశాలల నోడల్ ఆఫీసర్ బెక్కంటి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం జెడ్. రేగుబల్లి, సీతారాంపురం పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి మాధవి సహకారంతో సీతారాంపురం పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం ప్రాథమిక పాఠశాలలోని ఉపాధ్యాయులు బెక్కంటి శ్రీనివాసరావుని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాభివృద్ధికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ప్రశంసించారు. అదేవిధంగా విద్యార్థుల యొక్క సామర్థ్యాన్ని పరిశీలించి, ఉపాధ్యాయుల బోధన తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించి, పాఠశాలలో విద్యార్థులతో పాటు మధ్యాహ్న భోజనాన్ని తిని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ దుర్గారావు, ప్రధానోపాధ్యాయులు సుజాత, పుష్పశ్రీ, సీతారాంపురం పంచాయతీ కార్యదర్శి మాధవి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, సునీత, చిన్నక్క, వరలక్ష్మీదేవి, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వర స్వామి

### దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ గా ఏర్పాటు

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



రామలింగేశ్వర స్వామి దేవస్థానముగ్రా.దండు మల్కాపురం. మండలం: చౌట్టుప్పల్ బీ యాదాద్రి భువనగిరి జిల్లా , ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్, హైదరాబాద్ ద్వారా సెక్షన్ (2) సబ్ సెక్షన్ కింద ట్రస్ట్ బోర్డు ఏర్పాటు చేయబడుతుందని ఇందుమూలంగా తెలియజేయబడింది. 2007 చట్టం 33 ద్వారా సవరించబడిన తెలంగాణ ధార్మిక మరియు హిందూ మతపరమైన సంస్థలు మరియు ఎండోమెంట్స్ చట్టం 1987 (చట్టం 30/1987) చట్టంలోని సెక్షన్ 17లోని సబ్-సెక్షన్ (3) ప్రకారం నియమం యొక్క ఫారమ్ %××% ద్వారా సూచించబడిన ప్రొఫార్మాలోలోని ఆసక్తి గల వ్యక్తులు ఈ ప్రకటన జారీ చేసిన (20)ఇరవై రోజులలోపు,తమ దరఖాస్తులను డిప్యూటీ కమిషనర్, ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ బొగ్గులకుంట, తిలక్ రోడ్, హైదరాబాద్ లేదా అసిస్టెంట్ కమిషనర్, ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్, నల్గొండ కు పంపవచ్చు అని. చిట్టెడి వెంకట్ రెడ్డి కార్యనిర్వహణాధికారి(ఎఫ్ఎఏసి) దేవాదాయ ధర్మాదాయ శాఖశ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానము గ్రా.దండు మల్కాపురం.%ఊ% చౌటుప్పల్ మండలం ఇంచార్జ్ తెలియజేశారు.

## ఓదెల మండలంలోని సెకండరీ గ్రేడ్ టీచర్ సస్పెండ్...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :

ఓదెల మండలంలోని నామని సత్యనారాయణ, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల ప్రాథమికోన్నత పాఠశాల, పెద్ద కొమిరె,కేసు రిజిస్టర్ అండర్ సెక్షన్ 08 అఫ్ పోకసో యాక్ట్ 2012 నమోదు అయినందున నామని సత్యనారాయణ, సెకండరీ గ్రేడ్ టీచర్, మండల ప్రాథమికోన్నత పాఠశాల, పెద్ద కొమిరె, మండలము ఓదెల ని జిల్లా విద్యాశాఖాధికారి, పెద్దపల్లి సస్పెండ్ చేయడమైనదని ఒక ప్రకటనలో తెలియపరిచారు.

## గంగలోం బాయ్ కుంట నుండి.
## ఊర చెరువు వరకు సర్వే



వలిగొండ అక్టోబర్ 29 ప్రజా గొంతుక ప్రతినిధి.

వలిగొండ మండలంలోని.ముద్దాపురం నుండి చిత్తాపురం వరకు కాలువ సర్వే చేయడం జరిగింది గంగ లోని భావి కుంట వరకు మరియు గంగలోంబాయికుంట నుండి ఊర చెరువు వరకు సర్వే చేయించడం జరిగింది ఐ.బి వర్క్ ఇన్స్పెక్టర్లు. కుమార్. రమేష్ .మరియు సిబ్బంది .ఇందులో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పీసరి వెంకటరెడ్డి ఉపాధ్యక్షులు కొంతం ఎల్లయ్య గౌడ్ వల్లమల లక్ష్మి నర్సయ్య బడక సతీష్ ఫీల్డ్ అసిస్టెంట్ బోడ విజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది

## మహిళల ఆర్థికతను దెబ్బతిస్తున్న రుద్ర, స్పాట్ లోన్ లాంటి బోగస్ డిజిటల్ కంపెనీల పై ప్రభుత్వం వెంటనే చర్యలు తోసుకోవాలి.

ఐద్వ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ
ప్రజా గొంతుక ప్రతినిధి,కోరుట్ల



ప్రభుత్వం మహిళల్ని నిర్లక్ష్యం చేస్తోంది. వృత్తి,ఉపాధి,ఉద్యోగ అవకాశాలు కల్పించక పోగా ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయి. ఓ వైపు ఆదాయం లేక కుటుంబాలను పోషించుకోలేని పరిస్థితి ఉంటే మరో వైపు కూరగాయలు ధరలు, నిత్యావరాలు పెరిగి ఈ భారం మహిళల పై తీవ్ర ప్రభావం చూపుతుంది.కొన్ని కుటుంబాలు అప్పుల పాలు అయి ఆత్మహత్య లు చేసుకుంటున్నారు. ఎట్టకేలకు మహిళలకే ముప్పు వాటిల్లుతోంది.దీనికి తోడు కొన్ని మోసపురితమైన కంపెనీలు డిజిటల్ కంపెనీలా పేరు మహిళలకు ఎరవేస్తున్నాయి.ఇలాంటి వాటి మోసపురిత మైన కుట్ర లో చిక్కుకుని చాలా మంది మహిళలు జిల్లా వ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా, దేశవ్యాప్తంగా, తన తల్లితండ్రికి, లేదా భర్త కీ పిల్లలకీ చేదోడు వాడోడుగా ఉండాలని ఈ లాంటి మోసపురితమైన డిజిటల్ సంస్థల వరలో చిక్కుకుంటున్నారు. ఇటీవల కాలంలో కొన్ని కుటుంబాలు ఆన్లైన్ గేమ్స్ లో పెట్టుబడులు పెట్టి నష్టపోయి ఆత్మ హత్య చేసుకున్నాయి. ఇలాంటి సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వాలు చూసి చూడనట్టు, విని విని వినినట్టు, ప్రభుత్వానికి అవసరం లేనట్టు గా మహిళల పట్ల నిర్లక్ష్య ధోరణి ఎంతగానో కనిపిస్తుంది.నేడు డిజిటల్ ప్రపంచం అభివృద్ధి చెందుతుంది. దీనిని ఆసరాగా చేసుకుని కొన్ని మోసపురితమైన కంపెనీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చి మహిళలకు ఎర వేసి ఆర్థిక ప్రాణ నష్టం కలిగిస్తున్నాయి. మన జిల్లా, రాష్ట్రము, దేశంలో నే అత్యధిక సంఖ్యలో మహిళలు నష్టపోతున్నారు.సామజిక,శాస్త్ర, సాంకేతిక,విద్యా,వైద్య,న్యాయ, రంగాల్లో మహిళలు ముందున్నారు.మన దేశం లో మన ఆకలిని తీర్చే రైతు "మన దేశానికే రైతు వెన్నెముక" అయితే మన దేశం అభివృద్ధి చెందాలంటే కూడా మహిళలు మన దేశానికే వెన్నెముక లాంటి వారు మహిళా తన శక్తి,సామర్థ్యం,తన ఉనికిని తెలుసుకోవాలి చైతన్యం కావాలి,మహిళలు ఇంటికే పరిమితం కావటం వల్ల కూడా ఇలాంటి మోసపురిత ఆదాయ వ్యవహారాల్లో చిక్కుకుంటున్నారు.పుట్టగొడుల్లా పుట్టుకోస్తున్న ఇలా మోసపురిత సంస్థల ప్రలోభాలకు లొంగి వారి ఆర్థికతను నష్టపోతున్నారు. అందుబాటులో ఉన్న వివిధ కంపెనీల్లో చిన్న పాటి జీతం సరిపోక పెరుగుతున్న నిత్యావసర ధరలు, కూరగాయల ధరలు సామాన్యుల పై మోయలేని భారాన్ని పెడుతున్నాయి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెక్కాడితే డొక్కాడని సామాన్య మహిళలు నిత్యావసర సరుకులు కొనలేక మహిళలకు ముప్పు వాటిల్లుతోంది.ఈ సమస్యలు ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని పరిష్కరించాలని అఖిల భారత ప్రజా తంత్ర మహిళా సంఘం జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వెల్గొండ పద్మ జగిత్యాల జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ప్రజాస్వామ్యం! సమానత్వం!! స్త్రీ విముక్తి !!
అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం
AIDWA
జగిత్యాల జిల్లా కమిటి

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక
### జిల్లా అధ్యక్షులుగా ఆడెపు శంకర్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



తెలంగాణ చేనేత ఐక్య వేదిక పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా పద్మశాలి సేవా సంఘం రామగుండం కార్పోరేషన్ ప్రధాన కార్యదర్శి ఆడెపు శంకర్ ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసారు. గత కొన్నేళ్లుగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ జ్యోతిబా పూలే జాతీయ అవార్డు, నల్లవజ్రం అవార్డు, బుష లక్ష్మయ్య స్మారక అవార్డులు పొంది, మార్కండేయ కాలని చౌరస్తా లో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని నెలకొల్పి, కులాభాందవుల కోసం ఉచిత ఫ్రీజర్ బాక్స్ ఏర్పాటు చేసి నిరుపేద పద్మశాలీల సంక్షేమం కోసం పాటు పడుతున్న తన సేవలను గుర్తించి నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు రాపోలు వీర మోహన్ తో పాటు జిల్లా పద్మశాలి సంఘం, రామగుండం కార్పొరేషన్ పద్మశాలి సంఘం నాయకులకు అడేపు శంకర్ కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయకపోతే టిఆర్ఎస్ కు పట్టిన గతే కాంగ్రెస్ కు పడుతుంది

పెండింగ్ స్కాలర్షిప్, ఫీజ్ రియంబర్స్మెంట్లు వెంటనే విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో "ఫీజు దీక్ష దీక్షకు మద్దతు తెలిపిన వందలాది మంది విద్యార్థులు,కళాశాల యాజమాన్యాలు, లెక్చరర్లు



ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట: పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక 60 అడుగుల రోడ్డులో ఫీజు దీక్షను చేపట్టారు. ఈ దీక్షకు వందలాది మంది విద్యార్థులు, పలు కళాశాలల యాజమాన్యాలు, లెక్చరర్లు,విద్యార్థి,ప్రజా సంఘాల నాయకులు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల నుండి విద్యార్థులకు అందజేయాల్సిన ఉపకార వేతనాలు వేలాది కోట్ల రూపాయలు పెండింగ్లో ఉన్నాయన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు . గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా విద్యార్థుల చదువులతో చెలగాటమాడుతుందన్నారు. విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్ మెస్ కాస్మొటిక్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేస్తానని గద్దెనెక్కిన కాంగ్రెస్ సర్కార్ విద్యార్థులను విద్యారంగాన్ని పూర్తిగా విస్మరించిందన్నారు. దీని ద్వారా పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారన్నారు. విద్యార్థులను విద్యారంగాన్ని విస్మరించిన గత ప్రభుత్వాన్ని విద్యార్థి లోకం పాతాలోకానికి తొక్కిందని, అదే దారిలో పయస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వాన్ని గద్దె దించే అంతవరకు విద్యార్థి ఉద్యమాలు కొనసాగుతాయన్నారు. ప్రభుత్వ పెద్దలు రాజకీయాలకు ఇచ్చిన ప్రాధాన్యత విద్యార్థుల సంక్షేమానికి ఇవ్వడం లేదన్నారు. ఇంతవరకు తెలంగాణ రాష్ట్రంలో ఎక్సైజ్ మంత్రి ఉన్నాడు తప్ప విద్యాశాఖ కు మంత్రి లేరని ఎద్దేవా చేశారు. స్కాలర్షిప్ విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు కళాశాలల ను నడపలే మని చేతులెత్తేస్తున్నారని, దీని ద్వారా విద్యార్థులు రోడ్డుమీదికి వచ్చే పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే విద్యార్థుల స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్లు విడుదల చేయాలని విద్యార్థుల సమస్యలను పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి భానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, తాళ్ల వినయ్, పులుసు శ్రవణ్, సంతోష్, మీరజ్ మనోహర్ శివ గోపి గణేష్ తదితరులు పాల్గొన్నారు. పలువురు మద్దతు,సంఘీభావంఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీజు దీక్షకు సాయి త్రివేణి డిగ్రీ కళాశాల చైర్మన్ పెసర్ల జనార్ధన్, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల జిల్లా కార్యదర్శి మైలార్శెట్టి సైదారావు, స్పందన డిగ్రీ యాజమాన్యం సిబ్బంది తీకుల శ్రీనివాసరెడ్డి, ఆర్ కే ఎల్ కే మేనేజింగ్ డైరెక్టర్ త్యాగరాజు, మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యం నగేష్ రవికుమార్, సాయి గౌతమి యాజమాన్యం తీకుల సోమిరెడ్డి భగవాన్ రెడ్డి లక్ష్మయ్య, శ్రీ మేధా చైర్మన్ నాగేశ్వరరావు, సిద్ధార్థ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస్,డి.ఎస్.ఓ జిల్లా కార్యదర్శి భాషపంగ సునీల్, పిఎన్ఎమ్ జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, పాటల గోపి తదితరులు పాల్గొన్నారు.

## ధన త్రయోదశి కి షాక్ ఇచ్చిన బంగారం



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

ధన త్రయోదశి.. బంగారం కొనుగోలు చేస్తే శుభమని చాలామంది భావిస్తారు. అయితే నేడు పసిడి ధరలు మళ్ళీ తారాస్థాయికి చేరాయి. కాబట్టి దేశంలోని ప్రధాన నగరాల్లోని బంగారం ధరల్లో మార్పులు జరిగాయి. ఈ కథనంలో నేటి (మంగళవారం) గోల్డ్ రేట్లు గురించి వివరంగా తెలుసుకుందాం. హైదరాబాద్, విజయవాడలలో ఈ రోజు బంగారం ధరలు పెరిగాయి. 10 గ్రాముల 24 క్యారెట్ల ధర రూ.80,450 వద్ద, 22 క్యారెట్ల ధర రూ. 73,750 వద్ద ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే.. నేడు ధరలు రూ. 600, రూ.650 పెరిగింది. ఇదే ధరలు బెంగళూరు, ముంబై, గుంటూరు, ప్రొద్దుటూరు ప్రాంతాల్లో కూడా ఉన్నాయి.చెన్నైలో కూడా పసిడి ధరలు పెరుగుదలను నమోదు చేశాయి. తెలుగు రాష్ట్రాల్లో మాదిరిగానే చెన్నైలో కూడా పసిడి ధర రూ. 600, రూ. 650 పెరిగింది. దీంతో 10 గ్రాముల 24 క్యారెట్ల గోల్డ్ రేటు రూ. 80,450 కాగా.. 22 క్యారెట్ల రేటు రూ. 73,750 వద్ద ఉంది.ఇక ఢిల్లీలో బంగారం ధరల విషయానికి వస్తే.. ఇక్కడ కూడా పసిడి ధరలు భారీగానే పెరిగాయి. అయితే ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఢిల్లీలో ధరలు కొంత ఎక్కువ. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 73,900 కాగా.. 24 క్యారెట్ల ధర రూ.80,600 వద్ద ఉంది. నిన్నటి ధరలతో పోలిస్తే.. నేటి ధరలు వరుసగా రూ.600, రూ.650 పెరిగింది. ఈ సందర్భంగా ధన త్రయోదశి కి అమ్మకాలు పూర్తిగా పడిపోయాయి.

## స్కాలర్షిప్,ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేసేంత వరకూ పోరాడతాం

ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రాంచరణ్
ప్రజా గొంతుక అక్టోబర్ 29 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రధినిధి




అశ్వారావుపేట నియోజకవర్గం ములకలపల్లి మండలంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ములకలపల్లి మండలం కమిటీ ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ జి పుల్లరావు కు విద్యారంగ సమస్యల మీద వినతి పత్రం అందజేయడం జరిగింది.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రామ్ చరణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ,పీజీ,ఇంటర్మీడియట్,పారామెడికల్ కళాశాల యాజమాన్యాలు స్వయంగా కళాశాల బంద్ పెట్టి ఆందోళన చేస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం నిద్రపోతుందా అని ప్రశ్నించారు.పేద మధ్యతరగత విద్యార్థులకు అందించే స్కాలర్షిప్ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని అన్నారు.ప్రైవేట్ కళాశాలలో చదువులు పూర్తిచేసుకుని పై చదువులకు పోవాలంటే స్కాలర్షిప్ రాలేదు ఫీజ రియంబర్స్మెంట్ రాలేదు ఫీజు కట్టి సర్టిఫికెట్లు తీసుకోవాలని చెప్పేసి యాజమాన్యాలు మరియు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ లు విద్యార్థులకు ఇబ్బందులు పెట్టడం బాధాకరమన్నారు.రాష్ట్రంలో మార్పు రావాలి అంటే కాంగ్రెస్ రావాలి అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పేద మధ్యతరగతి కుటుంబాల బతుకులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు,తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచించి పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని లేని పక్షంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను కూడ గట్టి బలమైన ఉద్యమాలు నిర్మించి ప్రభుత్వం మీద బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్వహిస్తామని అన్నారు.విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడితే విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వ పునాదులు కదులుతాయని విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్టలేదన్న చరిత్రను కాంగ్రెస్ ప్రభుత్వం మర్చిపోవద్దు అని అన్నారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల మున్సిపల్ ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాలి - శుభ్ దివాలి

ప్రజా గొంతుక ప్రతినిధి, కోరుట్ల




కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఆదేశానుసరం మంగళవారం రోజున కోరుట్ల పురపాలక సంఘం ఆధ్వర్యంలో స్వచ్ఛ దివాలి శుభ్ దివాలి కార్యక్రమం నిర్వహించారు. దీనిలో బాగంగా శివ దుర్గ సమాఖ్య లోనీ సభ్యులు తయారు చేసిన మట్టి పాత్రల తో స్టాల్ ఏర్పాటు చేశారు. మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ దీపావళి రోజు ప్రకృతి కి హాని కలగకుండా ఉండే విధంగా మట్టి పాత్ర లోనే దీపాలు వెలిగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, మెప్మా సి ఓ లు సంధ్య గంగరాణి మరియు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలను ప్రారంభించిన పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ మహమ్మదాబాద్ అక్టోబర్ 29



మహబూబ్ నగర్ జిల్లా మహమ్మదాబాద్ మండల పరిధిలోని రహదారులతో గ్రామీణ ప్రాంతాల సౌకర్యాలు మెరుగవుతాయని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం మహమ్మదాబాద్ మండలంలో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన చేశారు. ఎల్కి చెరువు తండాలో నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అన్నా రెడ్డి పల్లి లో వంతెన ప్రారంభించారు. చిన్నాయ పల్లి నుండి మంగంపేట్ తాండవరకు, కొలింపల్లి నుంచి బాపనికుంట తండా వరకు బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. వెంకట్ రెడ్డి పల్లి లో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు తమ ధాన్యాన్ని ప్రైవేటు లో కాకుండా కొనుగోలు కేంద్రాల్లో అమ్మి రూ. 500బోనస్ పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహమ్మదాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే యం నారాయణ, డిసిసి ఉపాధ్యక్షుడు కమతం విష్ణువర్ధన్ రెడ్డి, మాజీ డిసిసిబి చైర్మన్ కమతం శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీపీ శాంతి, మాజీ వైస్ ఎంపీపీ రాధారెడ్డి, రహీం, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ డిఎల్పిఓ చొరవతో పారిశుద్ధ్య పనులకు అందుబాటులో అధునాతన పరికరాలు:కార్యదర్శి నహీం



ప్రజా గొంతుక (న్యూస్ పాపన్నపేట):

గ్రామ పంచాయతీ కార్మికులకు అలసట లేకుండా తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే విధంగా అవసరమైన అదునాతన సామాగ్రిని అందుబాటులో ఉంచామని మెదక్ డిఎల్ పి ఓ పాపన్నపేట మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ పేర్కొన్నారు. మంగళవారం నాడు గ్రామ పాపన్నపేట గ్రామపంచాయతీ భవనంలో సామాగ్రిని పంచాయతీ కార్మికులకు అందజేసి వాటిని వాడే విధానాన్ని సిబ్బందికి అవగాహన కల్పించారు.దోమల నివారణకు ఫోర్ టేబుల్ ఫాగింగ్ మిషన్ కొనుగోలు చేశామన్నారు.దీని ద్వారా ప్రతి చిన్న గల్లిలోకి వెళ్లి ఫైర్ చేయవచ్చని సూచించారు. అంతేకాకుండా గ్రాస్ కట్టర్, చెత్తను తొలగించే మిషన్, సేకరించే మిషన్, అందుబాటులో ఉంచమన్నారు.పారిశుద్ధ్య కార్మికులు సులభంగా పనిచేయడానికి పరికరాలు ఎంతగానో ఉపయోగపడతాయని వెల్లడించారు, గ్రామపంచాయతీ కార్యదర్శి నహీం,పంచాయతీ సిబ్బంది కృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# దుర్గ భవాని మాతను దర్శించుకున్న మెదక్ అడిషనల్ కలెక్టర్ నాగేష్

ప్రజాగొంతుక (న్యూస్ పాపన్నపేట):



మంగళవారం రోజునమెదక్ అడిషనల్ కలెక్టర్ నగేష్ ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు వీరికి ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్,శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది ప్రతాప్ రెడ్డి యాదగిరి పాల్గొన్నారు.

# జిల్లా లో వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి జిల్లా కలెక్టర్.




ప్రజాగొంతుక కామారెడ్డి. ప్రతి నిది. కరుణాకర్. అక్టోబర్. 29.24.

జిల్లాలో వరి ధాన్యం కేంద్రాల్లో కొనుగోళ్లు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం రోజున కలెక్టర్ ఛాంబర్ లో పౌరసరఫరాల శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వరి ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ప్రతీ మండల, డివిజన్ స్థాయిల్లో కమిటీలను ఏర్పాటుచేయాలని తెలిపారు. అలాగే ప్రతీ రైస్ మిల్లుకు ఒక వ్యవసాయ విస్తరణ అధికారిని అనుసంధానం చేయాలని అన్నారు. మిల్లర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఏర్పాట్లు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై, జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.




ములుగు అక్టోబర్ 29: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించా లని, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఖమ్మం జిల్లా మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధి కారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానా లను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడు తుందని, ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగు పరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్య మంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు చేయాలని అన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసర మైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చని అన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలని అన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించా లని అన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూ డదని తెలిపారు. రోజువారి సర్వే వివరాలు జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలని అన్నారు.సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ,జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ల బాధ్యతలు స్పష్టంగా తెలియ జేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టికర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసర మైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడం లో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు.రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచి పోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమ రేటర్ సిద్ధం చేయాలని అన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలని అన్నారు. సూపర్ వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలని అన్నారు.రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికీ స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందని, నవంబర్ నెల చివరి వరకు ప్రతి ఇంటి సర్వే పూర్తిచేసే వివరాలు ఆన్ లైన్ లో పక్కాగా నమోదు చేయాలని అన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ఎన్యుమ రేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను ప్రాప్తి చేయడం అంతే ముఖ్యమని అన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించు కున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించా లని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్., అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషి మాత దేవాలయంలో ధన త్రయోదశి సందర్భంగా నందీశ్వరునికి అభిషేకం

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



ధన త్రయోదశి సందర్భంగా మంగళవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో సాయంత్రం వేళ దేవాలయంలో వేంచేసి ఉన్న శ్రీ నందీశ్వర స్వామికి దేవాలయ అర్చకులు బట్టారం వంశీకృష్ణ శర్మ పంచామృతములతో రుద్రాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమావాస్య ముందు వచ్చే త్రయోదశి రోజున నందీశ్వరునికి పంచామృత రుద్ర అభిషేకం చేయించినట్లయితే చంద్ర దోషాల నుండి ఉపశమనం, ఉద్యోగాల్లో పదోన్నతి, దీర్ఘాయువు, శని అనుగ్రహం, సంతానము లేని దంపతులకు సంతానముతో పాటు పరమశివుని అనుగ్రహం కలుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మనం తెలియక చేసిన దోషాలు తొలగిపోతాయని పురాణాల్లో చెప్పబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ సంతోషి మాత దేవాలయం ప్రధాన అర్చకులు బ్రాహ్మడ్లపల్లి మురలీధర్, కమిటీ సభ్యులు కొత్త మల్లికార్జున్, కక్కి రేణి పద్మావతి, కర్నాటి సూర్యకళ, భక్తులు సూరంగోపాల్ రెడ్డి, సునీత, కుక్కడపు ధనలక్ష్మి, ప్రొద్దుటూరి విజయలక్ష్మి, గుండా సువర్ణ, బచ్చు నీరజ, కందిమల్ల శోభారాణి, దోసపాటి పద్మ, వరగాని శారద, బెలిదే మౌనిక, మీలా శ్రీనివాస్, దోసపాటి దుష్యంత్ వర్ధన్, బచ్చు దేవి దత్తు, దేవాలయ అర్చకులు ధరూరీ కృష్ణమాచార్యులు, రామ్ నారాయణ పాండే, జగదీశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ మెంబర్లుగా ఆర్య వైశ్యులు



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ గా మినుపాల ప్రకాష్ రావు, వైస్ చైర్మన్ గా ఉస్తం గణేష్ తో పాటు సుల్తానాబాద్ మున్సిపాలిటీ వైశ్య సంఘానికి చెందిన రైస్ మిల్ వ్యాపారులు కొమరవెల్లి శ్రీకాంత్, పల్లవాసులను కమిటి సభ్యులుగానియమిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సెక్రెటరీ ఎం రఘునందన్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వైశ్య సంఘ ప్రతినిధులు, నాయకులు వారికి శుభాకాంక్షలు తెలిపారు.

# మిర్జంపేట పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్... జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న బి.శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు శ్రీరాంపూర్ మండలం మిర్జంపేట గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బి. శ్రీనివాస్ అధికారులకు సమాచారం అందించకుండా విధులకు గైర్హాజరు కావడం, అనుమతి లేకుండా సెలవు పై వెళ్లడం గమనించి పై అధికారులు పలుమార్లు మెమోలు జారీ చేశారని కలెక్టర్ తెలిపారు. ఉన్నతాధికారులు పలుమార్లు అందించిన సూచనలు ఆదేశాలను పట్టించుకోకుండా , విధులలో చేరమని అక్టోబర్ 26న చివరి అవకాశం ఇచ్చినప్పటికీ విధులలో చేరకపోవడం కారణంగా పంచాయతీ కార్యదర్శి ని విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నామని కలెక్టర్ ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# బీసీ వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :






రంగంపల్లి లో ఉన్న బీసీ బాలుర కళాశాల వసతి గృహాన్ని మంగళవారం రాత్రి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్ లో వార్డెన్ అందుబాటులో ఉంటున్నారా, ఆరోగ్య సమస్యలు ఏమైనా ఉన్నాయా, పారిశుధ్యం బాగా ఉందా, స్టడి అవర్స్ జరుగుతున్నాయా వంటి అంశాలను ఆరా తీసిన కలెక్టర్ వసతి గృహం పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వసతి గృహంలో విద్యార్థులకు అందిస్తున్న వసతులు, భోజనం నాణ్యత మొదలగు వివరాలను కలెక్టర్ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ధన్వంతరి జయంతి వేడుకలు...

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి :



ఓదెల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నాయి బ్రాహ్మణుల కుల దైవమైన వైద్య నారాయణ భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతి సందర్భంగా ఓదెల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో వైద్య నారాయణ భగవాన్ శ్రీ ధన్వంతరి జయంతి పురస్కరించుకొని ధన్వంతరి చిత్రపటానికి పూలమాలవేసి వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పూర్వం నాయి బ్రాహ్మణుల వైద్య గురువు ధన్వంతరి అని పూర్వం నాయి బ్రాహ్మణులు మంత్ర సంతానం వైద్యం వాయిద్యం వాయించే వారని వారన్నారు ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు సూత్రాల స్వామి రిటైర్డ్ తహసిల్దార్ క్యాడర్ సూత్రాల రాజేశం ఆర్.ఎం.పి పి.ఎం.పి లు. కనికిరెడ్డి సతీష్, చెరుకు తిరుపతి ఏంబాడీ మల్లేష్ దాసరి శంకర్ సంగం చెరుకు తిరుపతి గౌడ సంఘం అధ్యక్షులు నాగపురి రవి వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు బోగే సదానందం కాసర్ల స్వామి సంగం నాయకులు సూత్రాలు పోశాలు చెరుకు సదయ్య చెరుకు శంకరయ్య సూత్రాల నరసయ్య చెరుకు సదానందం సూత్రాల వెంకటేశ్వర్లు చెరుకు శ్రీనివాస్ చెరుకు మహేష్ సూత్రాల నాగనందం శ్రావణ్ నవీన్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# ట్విట్టర్లో ట్వీట్తో స్పందించిన ఆర్టీసీ అధికారులు

## బచ్చన్నపేట బస్టాండ్ లో మరమ్మత్తులు




ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంగత కొన్ని సంవత్సరాలుగా బచ్చన్నపేట మండల కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు పరిశుభ్రంగా లేక పోవడంతో మహిళలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని టీఎస్ఆర్టీసీ ,ఎండి సజ్జనర్ కు ట్విట్టర్లో బచ్చన్నపేట మండల యువకుడు వడ్డేపల్లి యాకం రెడ్డి ట్వీట్ (మెసేజ్) చేయడంతో అధికారులు స్పందించారు. బస్టాండ్ ఆవరణలో మరమ్మత్తులు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా యువకుడు వడ్డేపల్లి యాకం రెడ్డి మాట్లాడుతూ మహిళలు, విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని ట్విట్టర్లో ట్వీట్ చేయడంతో స్పందించినఆర్టీసీ ఎండి సజ్జనర్ ,మంత్రి పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు .ఇట్టి పనులు త్వరగా పూర్తిచేసి మహిళలు పడుతున్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. అదేవిధంగా బస్టాండ్లో ప్రయాణికుల కోసం మంచి నీళ్లతో కూడిన ఫ్రిజ్ ను ఏర్పాటు చేయాలని కోరారు.

# బచ్చన్నపేట ఎమ్మార్వో గా ప్రకాష్ రావు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల ఎమ్మార్వో గా ఎన్ టి ప్రకాష్ రావు మంగవారం బాధ్యతలు స్వీకరించారు. స్టేషన్ఘన్పూర్ లో డిఏవో గా పనిచేసిన ఆయన అక్కడి నుంచి బచ్చన్నపేట ఎమ్మార్వోగా బదిలీ పై వచ్చారు. ఇక్కడ ఎమ్మార్వో గా పనిచేసిన మైపాల్ రెడ్డి దేవరప్పుల మండల ఎమ్మార్వో గా బదిలీపై వెళ్లారు.

## సన్మానించిన జర్నలిస్టులు



బచ్చన్నపేట మండలఎమ్మార్వోగా బాధ్యతలు స్వీకరించిన ఎన్ టి ప్రకాష్ రావును బచ్చన్నపేట మండల ప్రెస్ క్లబ్ రిజిస్ట్రేషన్(272/2023) అధ్యక్షుడు జంగిలి సాయిబాబా చింతల మధు కృష్ణ, వనమైన వెంకటేష్ గౌడ్, చింతల రాజిరెడ్డి లు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చంద్రశేఖర్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి జిల్లా సోషల్ మీడియా జిల్లా కన్వీనర్ దాసరి క్రాంతి కుమార్ చేతుల మీదగా కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా బచన్నపేట మండల కో ఆర్డినేటర్ గా ఇజ్జగిరి చంద్రశేఖర్ నియామకం కావడం జరిగింది..ఈ కార్యక్రమం జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో నిర్వహించటం జరిగింది.బచన్నపేట మండలం, బండనాగారం గ్రామానికి చెందిన ఇజ్జగిరి చంద్రశేఖర్ ని జిల్లా నాయకులు,మండల నాయకులు అధ్వర్యంలో నియామక పత్రం అందించడం జరిగింది.అనంతరం డీసీసీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ..పార్టీ కార్యక్రమాల పట్ల, అభివృద్ధి కార్యక్రమాల పట్ల నిరంతరం ఆక్టివ్ గా సోషల్ మీడియా ద్వారా ప్రజలకు తెలియ జేయలని తెలిపారు. ఏవైనా కల్పితాలను, ప్రతి పక్ష పార్టీ ల అసత్య ప్రచారాలను తిప్పి కొట్టాలని తెలియజేశారు.అనంతరం కాంగ్రెస్స్ పార్టీ రాబోయే రోజుల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుందని,అనేక సంక్షేమ కార్యక్రమాలు కూడా చేపడతారని వెల్లడించడం జరిగింది.తన నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

# అడిషనల్ కలెక్టర్ ను కలిసిన రైస్ మిల్లుల అసోసియేషన్.



## చల్ల ఇండస్ట్రీస్ అధినేతను ప్రశంసించిన అడిషనల్ కలెక్టర్.

ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా రా రైస్ మిల్లర్లు 14 మంది అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్,ని కలిసి అసోసియేషన్ సభ్యులు మొత్తం ఖరీఫ్ 2023-24 సంబంధించి సంపూర్తిగా బియ్యం సరఫరా చేసినట్లుగా తెలియజేయగా అడిషనల్ కలెక్టర్ వారిని అభినదందించారు. ప్రత్యేకంగా వారి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు చల్లా శ్రీనివాస్ రెడ్డి,కృషిని ప్రత్యేకంగా అభినందించారు,భవిష్యత్ లో కూడా ఇలాగే నిర్ణీత సమయంలో టార్గెట్ పూర్తి చేయాలని కష్టపడే మీకు అందరికీ జిల్లా తరుపున పూర్తి సహకారం ఉంటుందని తెలియజేశారు,ఈ అసోసియేషన్ కు సంబంధించి ఖరీఫ్2023-24 సీజన్ కు గానూ 2,48,012 కింటాళ్ళ వరి ధాన్యం కేటాయించగా 1,66,168 క్వింటాళ్ల బియ్యం సరఫరా చెయ్యాల్సి ఉండగా అవి పూర్తిగా సరఫరా చేసి ఉత్తమ అసోసియేషన్ గా ప్రశంసలు అందుకున్నారు.

# బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎసిపి



ప్రజా గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం.జనగామ ఏసిపి పార్థసారథి బచ్చన్నపేట పోలీస్ స్టేషన్ లో అన్యువల్ ఇన్స్పెక్షన్ రికార్డుల పరిశీలన చేసినారు. మరియు పోలీస్ సిబ్బందికి సంబంధించిన కిట్ లను పరిశీలించినారు, మరియు పెండింగ్ కేసుల గురించి రౌడీషీటర్స్ గురించి రోడ్ యాక్సిడెంట్ జరిగే ప్రదేశాలను గుర్తించి కోర్టు పరిధిలో ఉన్న కేసుల గురించి ఆయన మాట్లాడారు, ఈ కార్యక్రమంలోనర్మెట సీఐ ఎం అబ్బయ్య, ఎస్సై ఎస్కె హమీద్, హెడ్ కానిస్టేబుల్ బి నర్సిరెడ్డి, కానిస్టేబుల్స్ ఎండి జమాలుద్దీన్, ఎన్ రాకేష్, వై శ్రీనివాస్ రెడ్డి ,కే సత్యనారాయణ, ఉమెన్ కానిస్టేబుల్ పి విద్యాలక్ష్మి లు పాల్గొన్నారు.